
RNI APTEL / 2006 / 17980
POSTAL REGD.NO. VSP - 142 / 2015-2017

# క్రైస్తవనాడు

ఎడిటర్ : వై.కనకరాజు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక
CHRISTAVANAADU
TELUGU FORTNIGHTLY | REGD. NEWS PAPER
PUBLISHED FROM VISAKHAPATNAM
₹ : 5
Call : 9346960601
9866113513.
సంపుటి : 11 సంచిక : 15 2017 మార్చి 16-31 పేజీలు : 8
దేవుని వాక్యమే సత్యము.. సకలాశీర్వాదాలకు కారణం. ఆ వాక్యమే 'క్రైస్తవనాడు' కు ఆయుధం. అందుకు దేవునికి స్తోత్రము. సత్యవాక్య పోరాటంలో 11 వ. సంవత్సరం
CHRISTAVANAADU, P B NO. : 2, ADARSHNAGAR, VISAKHAPATNAM - 530 040. WhatsApp : 8333012184
www.christavanaadu.weebly.com / www.christavanaadu.com / www.facebook.com / christavanaadu
christavanaadu@gmail.com / mail@christavanaadu.com / info@christavanaadu.com / christavanaadu1@yahoo.co.in

ప్రార్థించండి! పాల్గొనండి!! దైవ దీవెనలు పొందండి!!!
యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ (UPF)
1-9-52/ఇ/3, రాంనగర్, హైదరాబాద్ - 500 020.
యు.పి.ఎఫ్.
ఆదివారపు సాయంకాల ఆరాధనలు
ఉస్మానియా గార్డెన్ ఫంక్షన్ హాల్
జామై ఉస్మానియా రైల్వే స్టేషన్ ఎదురుగా, అడిక్‌మెట్, హైదరాబాద్‌లో జరుగును.

జాయ్ చెరియన్
యు.పి.ఎఫ్.ఫౌండర్ & ప్రెసిడెంట్
ఇంగ్లీష్ ఆరాధన
సా॥ 4 గం॥ల నుండి 6 గం॥ల వరకు
వివరములకు :
ఆరాధన సమయము :
040-27624030
సా॥ 5గం॥ల నుండి 8.30 ని॥ల వరకు
అందరికి ఆహ్వానము
అన్ని వాహనములకు పార్కింగ్ సౌకర్యము కలదు. బస్ & రైలు (ఎమ్.ఎమ్.టి.ఎస్) సౌకర్యము కలదు.
బస్ నెం. 86,86కె, 86జె కోఠి మరియు సికింద్రాబాద్ నుండి కలవు.





మహోన్నతుడైన దేవుడు మానవుల రాజ్యములలో ఏలుచు, ఎవరిని స్థాపింప గోరునో వారిని స్థాపించునని... ★

**లో**కంలో ప్రజాప్రయోజనాలకై పాటుపడి సాధించిన వారినెందరినో ఉన్నతులుగా గుర్తిస్తాం. వారి జీవితాలను పాఠ్యాంశాలుగా బోధింపజేస్తున్నారు. ఇదే కోవలో ప్రభువైన యేసుక్రీస్తును గూర్చి ఆలోచించినా, తెలుసుకున్నా, ఆయన మనకు 'మహోన్నతుని'గా అగుపిస్తారు. నేటి వరకు ప్రపంచంలో ఉన్నతమైన వారిగా గుర్తించబడిన అనేకులలో ప్రభువైన యేసుక్రీస్తుదొక ప్రత్యేకశైలి. ఆయన లోకాన జన్మించుట మొదలుకొని సమాధి చేయబడి మూడవ దినాన తాను చెప్పినట్లుగా లేచి అనేకులకు అగుపడి పరలోకానికి ఆరోహణమైన వరకు అన్ని ఆశ్చర్యకరంగా కనబడతాయి. వాటిని గూర్చి ఎందరో చరిత్రకారులు, పరిశోధకులు, విమర్శకులు తమకు తోచినవిధంగా వ్రాసారు.. 2లో



దేవుడు 'భక్తి' స్వరూపం చూస్తాడేగాని, 'భక్తుని' స్వరూపం చూడడు
**-డా.కందాడై రామానుజా చార్యులు**



గతాన్ని పట్టుకొని వేలాడేవాడు భవిష్యత్తును పోగొట్టుకుంటాడు
**- జాన్ పి.లాజరస్**
రాజమండ్రి.



నిజం అంగీకరించడానికి ధైర్యం కావాలి
**- జగ్గయ్య**
'మంచి మనిషి' చిత్రంలో.

## కీర్తి కాంక్షల నుండి నన్ను కాపాడు తండ్రీ : బిషప్ కె.ఆర్.సింగ్



**ఓ** టీవి ఛానల్లో ప్రసంగిస్తూ బిషప్ కె.ఆర్.సింగ్ ఇలా అన్నారు. వాక్యం ద్వారా మేలు పొందాం, స్వస్థత పొందాం తదితర సాక్ష్యాలు నాకు తెలియాల్సిన అవసరం లేదు. అలా తెలియుట వల్ల కీర్తి కాంక్ష ఎక్కువై సేవలో, వాక్యంలో బలహీనతలొస్తాయి. వాక్యం విన్న వారు పెద్దలైనా, చిన్నలైనా కె.ఆర్.సింగ్ అనే ఆయన చెప్పిన దాన్ని బట్టి మేం రక్షించబడ్డామని తనను గురించి పరలోకాన యేసుకి చెబితేనే మంచిదన్నారు. నాకు చెప్పుట వల్ల నేను కీర్తికాంక్షల్లో పడిపోవచ్చున్నారు. అలా ఎందరో ఇప్పటికే పడిపోయారన్నారు. కొంత మంది తమ గురించి కీర్తి కాంక్షతో టివిల్లోనే చెప్పించుకుంటున్నారన్నారు. అట్టి కీర్తికాంక్షల నుండి నన్ను కాపాడు తండ్రీ అంటూ ఆ ప్రసంగంలో బిషప్ కె.ఆర్.సింగ్ దేవుని వేడారు.


డా.నిరీక్షణ కె. కంచర్ల గారు

మరనాత థియోలాజికల్ సెమినరీ (హైద్రాబాద్) డైరెక్టర్ **డా.నిరీక్షణ కె.కంచర్ల గారు** వ్రాసిన **'క్రైస్తవ / బైబిలు వేద విద్యాసంస్థలు - గుర్తింపు అవశ్యకత'** ఆర్టికల్ 2017 మార్చి 1-15 'క్రైస్తవనాడు'లో ప్రచురించామన్నది పాఠకులకు తెలిసిందే. దాన్ని వారు అడ్వర్టైజ్‌మెంట్ రూపాన మాకిచ్చినా అందున్న విషయం నేడు క్రైస్తవ ఆధ్యాత్మిక విద్యకు ఎంతో దోహదపడుతుందన్న సాక్ష్యాన్ని దాన్ని చదివిన అనేకులు ఇస్తున్నారు. అంతగా ప్రభావితం చేసిన ఆ ఆర్టికల్ మరనేక క్రైస్తవ కుటుంబాలకు చేరువవ్వాలంటే వీలున్నప్పుడల్లా దాన్ని 'క్రైస్తవనాడు'లో ప్రచురించాలన్న వాక్యాసక్తిపరుల కోరిక మరోసారి ఏప్రిల్ నెలలో తీరనుంది - ఎడిటర్.

వ్యవసాయంతో కూడిన పరిచర్యను వ్యాపారంగా మార్చారు. మరలా దాన్ని వ్యవసాయంగా మార్చాలి! - **సామ్యూల్ తాటికొండ**, విశాఖ.



## సిమ్స్ చర్చ్‌లో (విజయనగరం) ఉచిత మెడికల్ క్యాంప్



**మార్చి 28, విజయనగరం :** స్థానిక ఎస్ఎంబి (బాప్టిస్ట్ చర్చ్) నందు అనీల్ నీరుకొండ ఆసుపత్రికి సంబంధించిన దంత వైద్యులతో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు సంఘ సెక్రటరీ 'సంఘమిత్ర' డా.ఆర్.ఎస్.జాన్. సంఘపెద్దల సహకారంతో పరిసర ప్రజలు ఉచిత వైద్య సహాయం పొందారు. ప్రజోపయోగమైన ఇటువంటి కార్యాలను నిరంతరం జరుపుతున్న సిమ్స్ సంఘపెద్దలను, విశ్వాసులను పరిసరప్రాంత సేవకులు కొనియాడారు. 'సంఘమిత్ర' డా.ఆర్.ఎస్.జాన్, ఆయన శ్రీమతి ఆశాజాన్, సంఘ ట్రెజరర్ రెవ.ఎం.ఎ.నాయుడు తదితరుల సేవలు ఎందరికో దిశానిర్దేశం చేస్తాయని స్థానిక పాస్టర్లు, విశ్వాసులు తమ ఆనందాన్ని వ్యక్తపరచారు.

## నాలుగు ఆనందాలే ముఖ్యం?!



**QMB చర్చి, విశాఖ పట్నం : ప్ర**ముఖ బాప్టిస్ట్ నాయకులు మరియు క్యుయంబి చర్చ్ అధ్యక్షులైన తాడి ఐజక్ సాయంత్రం వేళ సంఘంలో ప్రసంగిస్తూ నాలుగు ఆనందాలే నేడు విశ్వాసుల్ని ప్రభావితం చేస్తున్నాయన్న భావమొచ్చేట్లు వివరించారు. అదెలాగో తెలుసుకోనేందుకే ఈ వివరణ.. చదివేయండి మరి!


ఇంటి ఆనందం, ఒంటి ఆనందం, పంటి ఆనందం మరియు కంటి ఆనందం. ఈ నాలుగు ఆనందాలకోసమే అత్యధిక విశ్వాసుల ప్రార్ధనాంశాలు నిండుకొంటుంటాయి. ఆ నాలుగూ తమ జీవితాల్లో పుష్కలంగా నెరవేరాలనే కోరికను కాదనలేము. కాని, అవి తాత్కాలికాలే! అదే యేసు ఇచ్చే ఆనందమైతే శాశ్వతమైనదని తెలుసుకోవాలన్నారు టి.ఐజక్. నాటి ప్రసంగంలో వ్యభిచారంలో పట్టబడిన స్త్రీని గురించి బోధిస్తూ.. యేసు ఆమెకు మరో జీవితాన్నే ప్రసాదించారు.. అంతకు మించిన ఆనందం ఆమెకు ఏమంటుందన్నారు. మరలా వ్యభిచారం చేయొద్దు అన్నారు యేసు. మరో కొత్త జీవనానికి ఆమెను నడిపించి శాశ్వతమైన ఆనందాన్ని యేసు ఆమెకు ఇచ్చారు. మన జీవితాల్లోను అలాంటి ఆనందాలే ఉండేట్లు జాగ్రత్తపడాలన్నారు తాడి ఐజక్.






క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

16-31 మార్చి 2017




(మొదటి పేజీ తరువాయి) వ్రాస్తూనే ఉన్నారు. యేసు క్రీస్తుకు ముందు, తరువాత చరిత్రకారులు వ్రాసిన రాతలు బేరీజు వేసుకుంటూ సరిచూసి పరిశోధిస్తున్నవారు నేడు అధికంగానే కనబడుతున్నారు. ఎవరేం వ్రాసినా వాటన్నిటిని అధిగమించు రీతిలో బైబిలు ఉండి స్పష్టంగా తన ఆధిక్యతను నిరూపించుకుంటుందని బైబిలు పండితులు ఎందరో సాక్ష్యమిస్తున్నారు. బైబిలును బట్టి ప్రభువైన యేసుక్రీస్తును గూర్చి సంపూర్ణంగా తెలుసుకుంటున్న వారు ఆయనకు సాక్షులుగా ఉంటూ క్రైస్తవులుగా పిలువబడుతున్నారు. వారందరికి ఆయన "మహోన్నతుడు"గానే అగుపడతారు. బైబిలునందున్న ప్రభువు మాటలు, చేతలు విన్నవారికి చదువువారికి ఆశ్చర్యంగానే కనబడతాయనుటలో ఎటువంటి సందేహము లేదు. ఎందుకంటే అంతకుమునుపు గాని తరువాత గానీ అటువంటి ఉన్నతమైన మాటలు, చేతలు గలవారిగా చరిత్రలో మరెవ్వరూ గుర్తించబడలేదని సులువుగా తెలుస్తుంది. కాబట్టి ప్రభువైన యేసుక్రీస్తును ఉన్నతునిగా భావించుట కంటే 'మహోన్నతుని'గానే భావించుటకు క్రైస్తవులు ఇష్టపడతారు. ఎందరో లోకాన ఉన్నతులవచ్చు గానీ మహోన్నతుడు ఒక్కరే! ఈ విషయంలో ప్రభువైన యేసుక్రీస్తు ఎందరో శకనిర్దేశకులను త్రోసిరాజని తన పేరున క్రీస్తుశకం ఏర్పరచుకున్న విధానం ఆలోచిస్తే ఆశ్చర్యం కలుగనిది ఎవరికి?!

ప్రపంచ ప్రజలందరు ఏకగ్రీవంగా క్రీస్తుశకం ఆమోదించుటలోనే ఆయన 'మహోన్నతత్వం' కనబడుతుంది.

అన్ని నామాల కంటే పై నామం మనందరి తండ్రియైన దేవుడాయనకు అనుగ్రహించాడన్న బైబిల్లో వ్రాయబడిన లేఖనం ఇవ్విధంగా నెరవేరిందని క్రైస్తవులు తలుస్తూ, దాన్ని ప్రవచన నెరవేర్పుగా భావిస్తారు.

ప్రపంచ చరిత్రను అవలోకిస్తే ఎన్నో శకాలు కనబడతాయి.. అవన్నీ మాయమైపోయాయి. నేడున్న 'క్రీస్తుశకం' అంతము లేనిదై కొనసాగవలసిందే గానీ దాన్ని మార్చుట అసాధ్యం. యేసుక్రీస్తు చరిత్ర పురుషుడుకారని వాదించే వితండవాదులకు ఇదే సరైన సమాధానం ఇస్తుంది. చరిత్ర పురుషుడు కానప్పుడు అయనను శకపురుషుడిగా గౌరవించి ప్రపంచం తప్పుచేసిందా? లోకం అంత వెర్రిదేం కాదు. ఎందర్నో పరిశీలించి ఉండొచ్చు. అందరినీ అధిగమించే మహోన్నత లక్షణాలు క్రీస్తులో కనబడుట వలననే చరిత్రను లెక్కించుటకు ఆయనను మధ్యవర్తి అనగా శకపురుషునిగా గౌరవించారు. లోకాన జన్మించిన వారందరి జనన, మరణ దినాలు లెక్కించు క్రీస్తుశకం వల్ల ఆయన శకపురుషుడై అందరి కంటే 'మహోన్నతుడు' అయ్యారు. ప్రభువైన యేసుక్రీస్తు జీవించుటలో ఎంతో పరిశుద్ధత కనబరిచారని బైబిలు సాక్ష్యమిస్తుంది. బైబిలు యేసుక్రీస్తుని గూర్చి సాక్ష్యమిచ్చినట్లు మరే గ్రంథమును మరెవ్వరి గూర్చి సాక్ష్య మివ్వకపోవుట ఒకింత ఆశ్చర్యమే!

యేసు మాటల్లో పరిశుద్ధత, చేతల్లో పరిశుద్ధత, బోధలో పరిశుద్ధతను బైబిలు స్పష్టీకరిస్తుంది.

ఏలా చూచినా యేసుక్రీస్తు జీవితం ప్రత్యేకంగా కనబడుతుంది.

యేసుక్రీస్తు మార్గాన్ని అనుసరించిన క్రైస్తవులెందరో తమ జీవితాలలో మార్పును లోకానికి స్పష్టంగా కనబరుస్తూ సాక్షులుగా జీవిస్తున్నారు.

అంతెందుకు, మన దేశంలో గొప్ప నాయకునిగా పేరొందిన గాంధీజీ పలికిన, బహుప్రాచుర్యంలో వున్న "నీ కుడి చెంప మీద కొడితే ఎడమ చెంప చూపించు" అన్నమాట యేసు పలికినదని ఎందరికి తెలుసు? తాను జీవించిన దినాల్లో అనగా నేటికి సుమారు 19 వందల సంవత్సరాలకు పూర్వమే ప్రభువైన యేసుక్రీస్తు పలికినట్లు బైబిలుర సాక్ష్యమిస్తుంది. సత్యాగ్రహమును గాంధీజీ లోకానికి పరిచయంజేసినట్లు మనం భావిస్తున్నాం.

అంతకుపూర్వం ఎవరైనా స్వరాజ్యం సాధించాలంటే యుద్ధం చేయాల్సిందే.

గాంధీజీ ఎటువంటి యుద్ధం చేయకుండానే సత్యాగ్రహము వలనను ఇతరనేక అహింసా పద్దతులతోనూ స్వాతంత్ర్యము సాధించినట్లు మనకు తెలుసు. బ్రిటిష్ పాలకుల ముందు గాంధీజీ చూపిన సత్యాగ్రహ విధానం ప్రభువైన యేసుక్రీస్తు శిలువకు అప్పగింపబడక మునుపు చూపినట్లు మనం బైబిలును బట్టి తెలుసుకోవచ్చు. అందుకు అక్షర సాక్ష్యమే..

**ప్రధాన యాజకులును, పెద్దలును యేసు క్రీస్తు మీద నేరము మోపినప్పుడు ఆయన ప్రత్యుత్తర మయ్యలేదు. కాబట్టి అధిపతియైన పిలాతు నీమీద వీరెన్ని నేరములు మోపుచున్నారో నీవు వినలేదా? అని ఆయనను అడిగెను. అయితే ఆయన "యొకమాటకైనను" అతనికి ఉత్తర మియ్యలేదు గనుక అధిపతి మిక్కిలి ఆశ్చర్యపడెను. ★**

పై లేఖనంలో... దోషారోపణ జరిగినపుడు ఎవరైనా వాదించుట కద్దు. ప్రభువైన యేసుక్రీస్తు అందుకు భిన్నంగా మౌనం వహించారు. ఆరోజుల్లోనే కాదు నేటి దినాల్లో కూడా ఎవరైనా మనపై నేరారోపణ చేస్తే ఊరుకుంటామా? ఊరుకోము. కాని యేసుక్రీస్తు నాడే మౌనం వహించుట ద్వారా ప్రపంచానికి సత్యాగ్రహాన్ని తెలియజెప్పారు. యేసు స్వస్థపరచిన వానిగా, బ్రతికించిన వానిగా మరెందరినో మంచి మార్గాన నడిపినవానిగా గుర్తింపబడ్డారు. అయిననూ ఆయన అధిపతి యెదుట "నేనురాజునే" అని తప్ప మరేమియు పలుకలేదని బైబిలునందు స్పష్టంగా గోచరిస్తుంది. మౌనంగా ఆయనుంటూనే తను అనుకున్నది సాధించినట్లు కనబడుతుంది. ఆయన బోధించినది దేవుని గూర్చిన జ్ఞానం. అది నేడు బైబిలు రూపంలో లోకాన విలసిల్లుతుందన్నది నిజం. ఆయన మౌనియై యెషయా ప్రవక్త ద్వారా పాతనిబంధనలో వ్రాయించిన లేఖనం నెరవేర్చారని గ్రహించాలి. ఆవిధంగా లేఖన నెరవేర్పుగావించి తాను నెరవేర్చాలనుకున్న దేవుని చిత్తాన్ని నెరవేర్చారు యేసు. తద్వారా దేవునికి ఇష్టమైన కుమారునిగా లోకాన ఆనాటి నుండి నేటివరకు గుర్తించబడ్డారు.. గుర్తించబడుతూనే ఉంటారు. యేసుక్రీస్తు మాదిరిగా దేవుని ఇష్టాన్ని ఎరిగి జీవించువారెవరైనా లోకాన ఉన్నతులుగా జీవిస్తారనేది నిర్వివాదాంశం. యేసుక్రీస్తు నెరవేర్చిన ప్రవచన లేఖనమేమిటో కూడా ఒకసారి చూద్దాం....

**అతడు దౌర్జన్యము నొందెను. భాదింపబడినను అతడు నోరు తెరువలేదు. వధకు తేబడు గొర్రెపిల్లయు బొచ్చు కత్తిరించువానియెదుట గొర్రెయు "మౌనముగా" యుండునట్లు అతడు నోరు తెరవలేదు. ★**

ఎవరైనా ప్రభువైన యేసుక్రీస్తు మార్గాన్ని అనుసరించుట మతము మారుట కాదని గ్రహించాలి. మతాలు లోకాన మనమేర్ప రచుకున్నవే గానీ, దేవునిచే ఏర్పరచబడలేదని గ్రహించుకుందాం, మనందరికి దేవుడు ఒక్కడే! ఆయనే మనందరికి తండ్రియని బయల్పరచిన ప్రభువైన యేసుక్రీస్తుని 'మహోన్నతుని'గా మా జీవితాలలో స్తుతిస్తున్నాం. దేవునిని దేవునిగా మహిమపరచిన ప్రభువైన యేసుక్రీస్తు బోధలే క్రైస్తవులు నేడు లోకాన ప్రకటిస్తున్నారు. మిడిమిడి జ్ఞానం గల బోధకుల వలననే కొన్ని చోట్ల క్రీస్తు విమర్శింపబడుట జరుగుతుందని పండితులైన క్రైస్తవులు భావిస్తున్నారు. ఈ విషయమై బోధకులు కూడా దేశ సార్వభౌమత్వానికి గానీ, ప్రజల మనోభావాలను నొప్పించు విధంగా గానీ తమ బోధలు ఉండకుండేట్లు తగు జాగ్రత్త వహించాలి. ఇతర మతాల్ని గానీ, వారు ఆరాధించే వాటిని గానీ కించపరచు అధికారం ఎవ్వరికి లేదని గుర్తించాలి. అలా ఎవరైనా పొరపాటున ప్రవర్తిస్తే సరిచేసుకోవాలే గానీ వితండవాదాలకు దిగరాదు. బలవంతంగా ఎవ్వరూ ఎవ్వరినీ మార్చలేదని గుర్తెరగాలి. ప్రజల ఆలోచనాధోరణిని మంచివైపు మళ్లించుటకే ప్రయత్నించాలి. మానవత్వం మన ప్రతి అడుగులో కనబరచాలి. అప్పుడు మనమే లోకాన ఉన్నతులముగా గుర్తించబడగలం. అలాగున ప్రవర్తించు క్రైస్తవులందరు "మహోన్నతుడు" అయిన యేసుక్రీస్తును లోకాన బలంగా ప్రకటిస్తారు. దేవుడు మనకాశక్తిని నిరంతరం దయ చేస్తుందన్నందుకు 'దేవునికి స్తోత్రము'.




## ఇకపై యూట్యూబ్ లో...!




**బ్రదర్ వైకెయార్ సంచలనాత్మక రచనలు 'క్రైస్తవనాడు'లో పాఠకులకు సుపరిచితమే. మాబోటి అనేకుల కోరికపై బ్రదర్ వైకెయార్ మరియు సహోదర / సహోదరీలు వాక్యానుసారంగా సంచలనాత్మకమైన వివరణలను ఇవ్వనున్నారు. మనకు కూడా అలాంటి వివరణలిచ్చే అవకాశాన్ని 'క్రైస్తవనాడు' పేపరు ఉచితంగా కల్పిస్తుందని తెలిసి సంతోషిస్తున్నాం. యూట్యూబ్‌లో ఆ యా వివరణలు సంభ్రమాశ్చర్యాలకులోనుగావించక మానవన్నది వాటిని చూస్తే మీకూ తెలుస్తుంది. వాటిని చూడాలని, చూసి మరనేకులకు పరిచయం చేయాలని కోరుతున్నాం. వీలున్నంతమట్టుకు ఆ కార్యక్రమంలో మీరూ పాలుపంచుకోవాలని, మీ కుటుంబ ప్రార్థనల్లో ఇటువంటి కార్యక్రమాలను గురించి గుర్తుచేసుకుంటారని ఆశిస్తున్నాం - వాక్యాసక్తిపరులు, తెలుగు రాష్ట్రాలు.**

## లోకోక్తి

జీవితంలో ఒక తలుపు మూసుకుపోతే మరో తలుపు తెరుచుకుంటుంది. కాని, మనం మూసుకుపోయిన తలుపువైపు చూస్తు కుమిలిపోతాం తప్ప మనకోసం కొత్తగా తెరుచుకున్న తలుపును గమనించం

– అలెగ్జాండర్ గ్రాహంబెల్.

## యెరుషలేము యాత్ర ముసుగులో దోపిడి!

❖ యెరుషలేము యాత్ర క్రైస్తవులకు తప్పనిసరా!

❖ అక్కడి ఒలీవనూనె సర్వరోగనివారిణి?

❖ అక్కడి మట్టి శవపేటిక లో వేస్తే పరలోకానికి వెళ్తారు? ఇలా అనేక రకాలుగా క్రైస్తవులను యెరూషలేము యాత్ర పేరట గలిబిలి చేస్తున్నారు. అమాయకులైన విశ్వా సులు, వాక్యం ఏం చెబుతుందో గ్రహింపనివారు వారి మాయలోపడి'పోతున్నారు'. లక్షలకు లక్షలు ఖర్చు చేస్తు న్నారు. తద్వారా ఆ యా యాత్రల నిర్వాహకుల్ని ధన వంతుల్ని చేస్తున్నారు. విశ్వాసుల్ని రకరకాలుగా బురిడీ కొట్టిస్తూ యెరూషలేముకు తీసుకెళ్లేందుకు క్రైస్తవ టివి చానల్ల వారితో వాక్యం బోధించే వారు పోటీపడుట కడు విడ్డూరం.

> ❖ **యెరుషలేము యాత్ర క్రైస్తవులకు తప్పనిసరా!**
>
> ❖ **అక్కడి ఒలీవనూనె సర్వరోగనివారిణి?**
>
> ❖ **అక్కడి మట్టి శవపేటికలో వేస్తే పరలోకానికి వెళ్తారు?**

ఏ దేశాన్నైనా, ప్రాంతాన్నైనా చూసేందుకు వెళ్లుట వారి వారి స్తోమతను బట్టి, ఇష్టాఇష్టాలపై ఆధారపడి ఉంటుంది. దాన్నెవరు తప్పుపట్టరు.. పట్టలేరు. కాని, యెరూషలేమును దర్శించకపోవుట నేరం అన్నట్లు విశ్వాసుల్ని భ్రమపరుచుట ఘోరం. యెరూషలేమును దర్శించినా, అక్కడి నూనె వాడినా, మట్టి వాడినా క్రైస్తవులకు ఏ మేలూ జరగదు. అందరికీ మేలు చేసేది వాక్యమే. ఆ వాక్యం గ్రహించేందుకు, దాన్ని బట్టి జీవించేందుకు చేసే ప్రార్థన సహకరిస్తుంది. ఇవి చేయక మరేం చేసినా పరలోకం ఏలాగూ దక్కదు. నరలోకంలో మాత్రం తుదకు అనేక కష్టనష్టాలు ఎదుర్కొనుట ఖాయం. అందు క్కారణం.. వాక్యాన్ని గ్రహించక ఆచరించక యెరూషలేము యాత్ర, అక్కడి నూనె, మట్టిపై ఆధారపడే 'మూఢ విశ్వాసమే'. జాగ్రత్త సుమా!

తదుపరి పేపర్లలో వారి ఫోటోలతో సహా వారు చెబుతున్న మాటల్లోగల తంత్రా న్ని పాఠకులకు బయల్పరుస్తాం. ఆ యా విషయాల్లో దైవోద్దేశాల్ని బైబిల్లోగల వాక్యముల ద్వారా మరింత వివరిస్తాం. చదివి బలపడి అనేకులను బలపర్చాలని కోరుతున్నాం.

– బ్రదర్ వైకెయార్

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



# లెక్కప్పగించాలి

## జాగ్రత్తసుమా!

మనలో అనేకులు దేవుని సేవ చేస్తున్నామంటూ అనేకరకాలుగా తమ జీవనాన్ని వెళ్లదీస్తుంటారు. అయితే వారు చేసేవన్నీ దైవానుకూలమా, కాదా? అని ప్రశ్నించుకొంటూ సరిచేసుకొంటున్నవారు తక్కువగానే కన్పడుతుంటారు. కొందరైతే పరిచర్యంటూ అమాయక క్రైస్తవ ధనవంతుల వద్ద దండుకొంటూ విదేశీయుల్ని సహితం తమబుట్టలో వేసుకొంటూంటారు. ఈ రెండు కోవలకు చెందిన వారెందర్నో మీరూ చూచే ఉంటారు. యథార్థంగా సేవచేసుకొంటూ జీవిస్తున్నవారూ లేకపోలేదు. కాబట్టి విశ్వాసులు ఆయా సేవకులను పరీక్షించాలి. ఎవరికి పడితే వారికి తమ సహాయ సహకారాన్ని గుడ్డిగా అందిచుట తప్పని గ్రహించాలి. మిమ్మల్ని 'లోకంలో' దేవుడు ఆశీర్వదించింది తన పరిచర్యకు సహకరిస్తారనే. ఈ విషయం విశ్వాసులు మరిముఖ్యంగా తెల్సుకోవాలి. అందువల్ల నేటిదినాల్లో విశ్వాసులు బహుజాగ్రత్త కలిగుండాలి. మీ వల్ల సహాయం పొందేవారు సేవలో అనేకులకు మాదిరికరంగా ఉన్నారా లేదాయన్నది ఎప్పటికప్పుడు బేరీజు వేయాలి. ఆ యా సేవకులు దినమంతా ఎలా ఉంటున్నారు? వారి కుటుంబం ఎలా ఉంటోంది? వారి బిడ్డలకు దేవునిలో అనగా వాక్యంలో ఎంత అవగాహనుంది? వారికున్నంతలో ఎదుటివారికి తమ సహకారాన్ని అందిస్తున్నారా? లేదా? మొదలగు అనేక అంశాలు పరీక్షించాలి. ఆ తర్వాతే వారికి మీ సహకారాన్ని అందించాలి. తెల్లవారి లేచినప్పటినుండి గొప్పవారనుకునే వారి ఇండ్లకు తిరుగుతూ వారిని మాత్రమే ఘనపర్చు సేవకులు సేవకులే కారని గ్రహించండి. అట్టి వారు ఎంతసేపూ లోకాశలతోనే బ్రతుకుతుంటారు. వారు నోరు విప్పితే వచ్చే ప్రతిమాటా 'లోకానికి' సంబంధించినదై ఉంటుంది. దేవుని మాట అనగా 'పరిశుద్ధ గ్రంథం' లో దైవోద్దేశాలు వారికక్కర్లేదు. అందువల్లే బైబిలును బట్టి వారు మిమ్మల్ని బలపర్చలేరు. కాబట్టి మనందర్ని లెక్క అడిగే దేవుడున్నాడని జాగ్రత్త పడి పరిచర్యలకు సహకరించాలి. ఆ సహకారం సక్రమమైనదైయుండాలి.. తద్వారా దేవుని పరిచర్య ఘనంగా జరగాలి. మన సహకారం మన స్థోమతకు 'తగిన' విలువ కలదైయుండాలి. అట్టి సహాయసహకారాలనే దేవుడు ఇష్టపడతారు. దేవుని ఇష్టాన్ని నెరవేర్చుదాం. ఆయన అందర్నీ లెక్క అడిగే దేవుడని గుర్తుంచుకొని భయభక్తులతో జీవిద్దాం.

**కాబట్టి సమాధానమును, పరస్పర క్షేమాభివృద్ధిని కలుగజేయు వాటినే ఆసక్తితో అనుసరింతము ★**

**(ఇది మునుపటిదే. పాఠకుల కోరికపై కొద్దిపాటి మార్పులతో మరోసారి ఇవ్వడమైనది!)**

**"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము.. మా కొరకు ప్రార్థించుడి"**

**గమనిక** అనేకమంది చందాదారులు, ప్రకటన కర్తల సూచనపై 'క్రైస్తవనాడు' స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్ నెంబరు ఇస్తున్నాం. ఇది 'క్రైస్తవనాడు' సబ్ - ఎడిటర్ మరియు డిజైనర్ బ్రదర్ వై.ధనరాజు కు సంబంధించినది. చందాదారులు, ప్రకటనకర్తలు తమ సౌకర్యాన్ని బట్టి ఈ క్రింది అకౌంట్‌లలో సొమ్ము జమచేయొచ్చని తెలియజేస్తున్నాం. - ఎడిటర్

**CHRISTAVANAADU**
**Andhra Bank**
***Current A/C* : 13 96 111 00 00 00 52**
IFS Code : ANDB0001396
Adarsha Nagar Branch, Visakhapatnam

**Y.DHANA RAJU**
**State Bank of India**
**S/B A/c No.: 34513409917**
IFS Code : SBIN0010602
Vishalakshi Nagar, Visakhapatnam

సం॥ చందా ₹ 200. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!**

చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 9346960601 / 9866113513 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు, అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగవోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరలా రప్పించును. ★

'క్రైస్తవనాడు'లో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే, పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

**ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.**

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి 'క్రైస్తవనాడు' స్వరచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

**'క్రైస్తవనాడు' విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకొండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి. మీ పరిచర్యా వివరాలు తెలిపి ప్రచురింపజేసుకోండి.**

'క్రైస్తవనాడు' - ఆధ్యాత్మిక, రాజకీయ, సామాజికంగా సంచలనాత్మక వివరణలు, వార్తలు, విశ్లేషణలతో లక్షలాది క్రైస్తవులకు మరియు ఇతరులకు పరిచయమైన పేరు!



రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము. ★
వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును. ★
ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నది గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు. ★

**'యథార్థ' రాతల్లో దమ్మున్న పేపరని పాఠకులిస్తున్న సాక్ష్యాన్ని బట్టి 'దేవునికి స్తోత్రం'.**

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట

బ్రదర్ వై.లీలా రవిరాజు



## బిడ్డలకు బైబిలునిస్తే బ్రతుకును దేవుడిస్తారు

**'నేడు నేను నీకాజ్ఞాపించు ఈ మాటలు నీ హృదయములో ఉండవలెను. నీవు నీ కుమారులకు వాటిని అభ్యసింపజేసి, నీ యింట కూర్చుండునప్పుడును త్రోవను నడుచునప్పుడును పండుకొనునప్పుడును లేచునప్పుడును వాటినిగూర్చి మాటలాడవలెను'. ★**

నేటి సమాజంలో అనేకులు తమ పిల్లలను సక్రమంగా పెంచుతున్నామని అనుకుంటుంటారు. లోకంలో ఘనంగా ఉండాలని వారి పిల్లలను పెంచుతున్నారే గాని దేనిని అనుసరిస్తే పిల్లలు ఘనులవుతారో వారు ఎరుగకపోవడం ఒకింత ఆశ్చర్యమే. ప్రతి ఒక్కరు లోకంలో ఘనులవలేరు. ఒకరు ఒక విషయంలో ఘనంగా ఉంటే వారిని తలదన్నేవారు మరొకరు వస్తున్నారు. వచ్చినవారు గొప్పవారా? అని ఆలోచిస్తే వారినీ తలదన్నే వారు ఇంకొకరు వస్తుంటారు. ఇలా చూసుకుంటూపోతే లోకంలో ఒకరిని మించి మరొకరు పుడుతూనే ఉంటారు. అయినా సరే వారి ఘనత భూమి మీద కొంతకాలానికి మరిచిపోవుట సహజం. అందువలన దానిని ఘనతగా భావించుట సమంజసం కాదు. ఘనత అనేదినిత్యమైనదైయుండాలి. ఎవరూ మరువనిదైయుండాలి. ఇవి పిల్లలకు ఉండాలంటే కేవలం దేవునిలోనే సాధ్యం. దీనికి యేసుక్రీస్తువారే మనకు ప్రత్యక్ష ఉదాహరణగా లోకానికి సాక్షిగా ఉన్నారనుట అతిశయోక్తి కాదు. ఆయన తల్లిదండ్రులు ఆయన్ను దేవునిలో పెంచుట ద్వారా ఆయన దేవుని మార్గంలో నడచుట వలన దేవుడే ఆయనను శకపురుషునిగా చేసారన్నది మన నమ్మకం. అది మనకెంతో ఆదరణను కల్గిస్తూ సంతోషింపజేస్తుంది. ఆయన పుట్టి ఇప్పటికి 2016 సంవత్సరాలు గడిచాయి. ఇప్పటికైనా, మరెప్పటికైనా ఆయనను తలదన్నే వారు వుండరన్నది జగద్విదితం. ఘనతంటే అలా ఉండాలి. అది దేవుడు మాత్రమే ఇవ్వగలిగే ఘనత. ఎప్పటికి మరువలేనిది మరెప్పటికి తిరగరానిది. ఇక బైబిల్లో చూస్తే దేవుని కోసం బ్రతికిన వారందరూ ఘనత పొందినవారిగానే కనబడతారు. వారి పేర్లు వాడకుండా మనం బైబిల్‌ను బోధించలేమని మనకు తెలుసు. పిల్లలను దేవునిలో పెంచితే దేవునిలోనూ, లోకంలోనూ ఘనులుగా పెరుగుతారు. దేవుని కోసం బ్రతికిన వారికి ఆయన ఇచ్చిన ఘనతను మరెవ్వరూ ఇవ్వలేరు. ఎవరూ దానిని అధిగమించలేరు. ఎందుకంటే ఆయన ఇచ్చే మహిమ ఘనతలు వేరెవ్వరూ ఇవ్వలేరన్నది ఇప్పటికే మీరు చదివిన దానిని బట్టి గ్రహించి ఉంటారని నా నమ్మిక. పిల్లలను పెంచే విషయంలో యథార్థత ఉండాలి. ఏదో ఆశించి పెంచితే కడకు అది నాశనానికే దారి తీస్తుంది గాని దేవుని చెంతకు కాదు. తల్లిదండ్రులు 'లోకంలో' పెరిగితే కూమారులు కూడా 'లోకంలోనే' పెరుగుతారన్నది బైబిలు చెప్పిన మాట.

తండ్రియేమి చేయుట చూచునో కుమారుడు అదే చేయునన్నది బైబిలు వాక్యం.

పిల్లలు దేవునిలో పెరగాలంటే తల్లిదండ్రుల్లో ముందుగా 'దేవుని ప్రేమ' 'వాక్యం' ఉండాలి.. నిండాలి. వారలా ఉంటే వారి పిల్లలను కూడా దేవునిలో పెంచగలరు. అలా పెంచినప్పుడే దేవుడు ఎవరి కుటుంబానికైనా ఘనత మహిమలను కలుగజేస్తారు. ఆలోచించండి! ఆచరించండి!! అట్టివారే దేవుని ఘనత మహిమ ప్రభావములు యుగయుగములు ఉండునుగాక!! అన్న బైబిలు వాక్యాన్ని పలుకుట సమంజసం. ఏమంటారు?

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్ , మెదక్ & విశాఖ. ఫోన్ : 9866113513

**ఎందుకు?! :**

'క్రైస్తవనాడు'లో హైందవ పండితులు, ఇతరులు, సినిమావాళ్లుచెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆ యా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు. సంగతులను అనేకం బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయ సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు అంత ఘనత! అందుకు 'దేవునికి స్తోత్రము'.

**ANDHRA PRADESH :** CHRISTAVANAADU,
13 - 237. Ambedkar Nagar, Old Police Station Center,
Nr. TIC Point, Arilova, Visakhapatnam - 530 040.
Andhra Pradesh State, INDIA.
Call : 9346960601, 9866113513

**TELANGANA :** CHRISTAVANAADU
C/o A.Prem Kumar, 1-5-89/6,
CSI Mission Compound,
Sadasivpet, Medak Dist - 502 291
Telangana State, INDIA. Call : 9346960601




**దుర్బోధక దురాశపరుల క్రియలపై వాక్యంతో పోరాడండి!**

# మతబేధ బోధలు...

## గలిబిలికి లోనౌతున్న క్రైస్తవులు!!

రాష్ట్రంలో అత్యధిక జిల్లాల్లో జరుగుతున్న చర్చలు ఇలా సా...గుతున్నాయి. కొందరు ఇతరుల గ్రంథాల్లో యేసు ఉన్నాడంటారు. మరి కొందరు ఇతరులు మన యువతీయువకులను ప్రేమ పేరున నాశనం చేయడానికి చూస్తున్నారంటారు. అందునా యువతులపైనే అధికంగా దృష్టి సారిస్తున్నారంటారు. బైబిలును విమర్శించువారు, తెలుగు బైబిల్లో అనేక తప్పులున్నాయంటున్నవారు ఇతరుల్లోనేగాక క్రైస్తవుల్లోనూ బయల్దేరుతున్నారు. మనీ సర్క్యులేషన్ స్కీములు, రకరాల ప్రలోభాలతో అత్యాశాపరులైన వారినేగాక అమాయక క్రైస్తవుల్నీ మోసగించే వారెక్కువై పోతున్నారు. ఇక విదేశీ, స్వదేశీ ధనవంతుల వద్ద ఆర్ఫనైజ్ హోంల పేరట దండుకొంటూ పండగ చేసుకుంటున్నవారు దినదినం పెరిగిపోతున్నారు. ఇక బైబిలు నేర్పాలంటే కాలేజీలుండాలి. అందుకు విలాసవంతమైన బిల్డింగులండాలని చెబుతూ దేశ విదేశాలు తిరుగుతూ పబ్బం గడుపుకొనేవారూ లేకపోలేదు. స్థలాలు, బిల్డింగులు కూర్చుకుంటే చాలు, ఆస్తులు సమకూడినట్లేనన్న భావన వారిచే ఆ పనులకు పురిగొల్పుతుందటున్న విమర్శకులూ ఉన్నారు.

వాడి బోధ తప్పంటూ వీడు, వీడి బోధ తప్పంటూ వాడు బయల్దేరుతున్నారెందరో. అవును, వాడిబోధ, వీడి బోధా తప్పవచ్చేమోగాని దేవుని బోధే సరైనదన్న మా బోటి వారెందరోగలరు. ఎందుకంటే బోధ ఎవడిదీ కాదు. ఎవడి కుటుంబానికి చెందినదీ కాదు. బోధ దేవునిది. అది అందరిదీ. ఏ ఒక్కడిదో కాదు. అలాగే ఎవడి 'శిష్యులు' వారికున్నారు. యేసుకి శిష్యులు మాత్రం వారిలో లేకుండుటే బహు దురదృష్టకరం.

ఇక విశ్వాసులైతే.. బోధకులను మాత్రమే అనుసరిస్తున్నారు. ప్రవర్తనలో మరీ విడ్డూరం కన్పరుస్తుంటారు. యేసుక్రీస్తుని ఎవడు ఎలా బోధించినా వారికి ఏమీ పట్టదు. శవాల్లా చలనమే ఉండదు. అదే వారు అనుసరిస్తున్న లేక అభిమానిస్తున్న బోధకులనేమైనా అన్నామా? ఇక మన పనిసరి.. అంతే సంగతులు! ఫోన్లతోను, వీలుంటే ఎదురుపడి ఒకటే గోల. అంతేగాని మనమన్నదాంట్లో నిజానిజాలెంతున్నాయన్న 'ఆలోచన' వారిలో మచ్చుకైనా కానరాదు. ఎందుకంటే వారు 'వ్యక్తుల్ని' ఆరాధిస్తారు. ఆయా వ్యక్తులెప్పుడు చస్తారో ఎవరికీ తెలియదు. చావేలేని మన తండ్రియైన దేవుని, మరణాన్ని జయించిన కుమారుడైన యేసుక్రీస్తుని మాత్రం ఎవరేమన్నా వీరికి కించిత్ బాధ కలుగకపోవుట కడుశోచనీయం.. ధౌర్భాగ్యం కూడా!

కొందరైతే వారి తల్లిదండ్రులను, కుటుంబీకులను గూర్చి మాట్లాడుతూ వారు, వీరు అంటూ అతిమర్యాద వొలకబోస్తుంటారు. అదే క్రీస్తుని గూర్చి చెప్పేటప్పుడు మాత్రం యేసు చెప్పా'డు', చేసా'డు' అంటూ మర్యాదేలేని ఏకవచన ప్రయోగాలు అతి జుగుప్సాకరం అన్పించేట్లు చేస్తుంటారు. విశ్వాసుల ఇంటికెళ్లి మరీ పొగడి పబ్బంగడుపుకుంటారు. వారి ప్రవర్తన విశ్వాసులకు ఆశీర్వాదాలను తేలేదు. విశ్వాసులకు క్రీస్తును వివరించాలి. యేసును గూర్చి ఇతరులకు చెప్పుటెలాగో నేర్పాలి. అలా నేర్పాలంటే ముందు వారు నేర్చుకోవాలిగదా!


ఇలాంటివెన్నో నేడు క్రైస్తవ్యంలో స్పష్టంగా కన్పడుతున్నాయి. వీటిని ఎవరు అరికడతారు? ఎవరో ఒకరు రావాలి, మార్టిన్ లూథరే మరలా రావాలి అంటూ పనికి మాలిన ఎదురు చూపులు చూచేట్లు చెప్పేవారూ ఉన్నారు. వీరేమీ పనికిరాని వారన్నట్లు! నిజమే, పనికొచ్చే వారైతే ఇంకొకరి గూర్చి ఎదురు చూడరు. మనమే ఎందుకు కాకూడదు? అని ఆలోచిస్తారు. మనమే మార్పుతేగలం అన్న ఆలోచనగలవారూ లేకపోలేదు. వారందర్నీ కలుపుకొంటూ ఇటువంటి లోటుపాట్లను సరిచేయాల్సిన అవసరం ఇప్పుడెంతైనా ఉంది.

**పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగింపబడిన బోధనిమిత్తము మీరు పోరాడవలెనని మిమ్మును వేడుకొనుచు మీకు వ్రాయవలసి వచ్చెను. ★**

**'క్రైస్తవనాడు'పాఠకుల్లో వాక్యాసక్తులే ఎక్కువ. అట్టి వారందరికీ మా విన్నపం.. దేవుని బోధ కోసం ఆరాటపడే, పోరాడే తత్వం గలవారు ప్రతి ప్రాంతంలోనూ ఉండకమానరు.**

**ఈ సంగతులన్నియు మీరు ముందటనే యెరిగి యున్నను, నేను మీకు జ్ఞాపకము చేయగోరుచున్నదేమనగా... ★**

వారిని వెతికి దేవుని జతపనివారిగా తయారుచేసి ఏకభావంతో బయల్దేరండి. మీరు చేస్తున్న ప్రతి 'సత్కార్యం' రాష్ట్రవ్యాప్తంగా అనేకులకు చేరవేసే బాధ్యత 'క్రైస్తవనాడు' చూచుకొంటుంది. మనలోకం 'పరలోకము' అంటూ 'నరలోకము'లో 'ఆస్తులు' కూర్చుకొని 'పోయే' వారిగా క్రైస్తవులుండరు. ఇక్కడ ఉన్నదాంతోనే తృప్తిగా జీవిస్తూ సుఖసంతోషానందాలను మనలో ఇతరులకు ప్రస్ఫుటీకరించడమే క్రైస్తవ్యం. క్రీస్తుసాక్ష్యులుగా 'ఉండడమంటే' అదే. పనికి మాలిన సాక్ష్యాలు... ఒకనాటికి నిలబడని సాక్ష్యాలు 'చెప్పుకోవడం' క్రైస్తవ్యం ఎన్నటికీ కాదు. యేసు, ఆయన శిష్యులు మనకు మాదిరి చూపారు. ఆ శిష్యుల పేర్లు చెప్పక 'తండ్రియైన దేవుని, కుమారుడైన యేసుక్రీస్తుని ప్రకటించలేకున్నాం. అదీ దేవుడు వారికిచ్చిన ఆధిక్యత. వారికా ఆధిక్యత ఇప్పుడే కాదుగాని యుగాంతం వరకుంటుంది. అట్టి ఘనతా మహిమా ప్రభావములను తన చిత్తానుసారంగా మనకూ దయచేయుచున్న 'దేవునికి స్తోత్రము'.




**దేవుడు మనకు ఆశ్రయమును దుర్గమునై యున్నాడు ఆపత్కాలములో ఆయన నమ్ముకొనదగిన సహాయకుడు ★**

దేవుని బిడ్డలమైన మనకు పై వాక్యం ఎంతో ఆదరణ కలిగిస్తుంది. ఎవరికైనా కష్టాలు వచ్చినప్పుడు రక్తసంబంధీకులకో, బంధు-వులకో, స్నేహితులకో చెప్పుకుంటారు. అలా చెప్పుకుంటే ఆ బాధ తగ్గి కాస్త ఉపసమనం పొందుతామని కొందరు అంటుంటారు. ఈ లోకంలో ఉన్నవారు ఆ కష్టాలను తీరుస్తారో లేదో తెలియదుగాని దేవునికి చెప్పుకుంటే తప్పక సహాయం చేస్తారు.

**ఇదిగో దేవుడే నాకు సహాయకుడు ప్రభువే నా ప్రాణమును ఆదరించువాడు. ★**

చాలామంది జీవితాల్లో ఎప్పుడోకప్పుడు ఏదో ఒక విషయంలో ధైర్యం కోల్పోయి దేవున్నే నిందించే స్థితికి చేరుకుంటారు. అందుక్కారణం ఆ సమయంలో వారికి కలిగిన వ్యధ తారాస్థాయికి చేరు కొనుట వల్లేనన్నది గ్రహించవచ్చు. ఎందుకంటే మన పుట్టుకనుండి మరణ పర్యంతము, ఆ తర్వాత కూడా తోడుండేవారు దేవు డొక్కరేనని గుర్తుపెట్టు కోవాలి. అటువంటి దేవుడు ఎందుకు అధైర్యపరుస్తారు? ఒకసారి యోబు జీవితాన్ని జ్ఞాపకం చేసుకోండి. ఆయన కున్నదంతా కోల్పోయి రోగియై బాధపడుతుంటే ఓదార్చేవారు కరువయ్యారని బైబిల్ సాక్ష్యమిస్తుంది. సొంత భార్యే దేవుని దూషించి చచ్చిపో అన్నది. ఆఖరుకు స్నేహితులు కూడా బుద్ధిలేని మాటలను చెప్పి వాటినే మంచి మాటలుగా భ్రమపరచబోయారు. కాని దేవుడు మాత్రమే ఆయనకు ఆదరణకర్తగా తోడైయున్నారు. ఈ ఉదంత్తాన్ని మనం ఎన్నో సార్లు చదువుకున్నాం కూడా. యోబు జీవితంలో పై వాక్యం నెరవేరిందని అర్థమౌతుంది. మరి మన జీవితాల్లో కూడా ఎన్నోసార్లు నెరవేరే ఉంటుంది. గాని మనం గ్రహించకపోవచ్చు.



సిస్టర్ దుర్గా హర్షిత రవిరాజు

**నా సహాయుడవు నీవే.... నా తలిదండ్రులు నన్ను విడిచినను యెహోవా నన్ను చేరదీయును.★**

ఇప్పుడు ఒకసారి మనకు కలిగిన కష్టనష్టాల్లో దేవుని ఎన్నిసార్లు తలుచుకున్నామో, తదార్వా వాటి నుండి ఎలా విడుదల పొందామో ఒకసారి గుర్తుచేసుకుంటే ఔను కదా అన్పించకమానదు. ఎందుకంటే అవి నిత్యం ఉండేవి కావు. అలా కష్టపెట్టే మనస్సు దేవునికి లేదు! కష్టాలనేవి మనకు అతిథుల్లాంటివి. కొన్నిసార్లు మాత్రమే వస్తాయి. అన్నిసార్లు వెంటే ఉండవు. అసలు కష్టాలనేవి లేకపోతే సంతోషం విలువ ఎలా తెలుస్తుంది? అవి ఎదురైనప్పుడు ధైర్యం కోల్పోకుండా దేవునికి ఒక్కసారి ప్రార్థిస్తే చాలు. వెంటనే స్పందించే దేవుడయాన. స్పందించకుండా ఉండుటకు! ఆయనో శిలకాదు.. శవమూ కాదు.

**నీవు నాకు సహాయకుడవై యుంటివి నీ రెక్కల చాటున శరణుజొచ్చి ఉత్సాహ ధ్వని చేసెదను.**

**నా ప్రాణము నిన్ను అంటి వెంబడించుచున్నది నీ కుడిచేయి నన్ను ఆదుకొనుచున్నది.★**

అలాంటి నమ్మకంతో ముందుకెళ్లిన భక్తులు అనేకులు బైబిల్లో మనకు కన్పడతారు. అందులోను అతిముఖ్యమైన వ్యక్తి యేసుక్రీస్తు. నేడు లోకాన ఆయన శాంతికి చిహ్నం. ఆయనను నమ్ముకుంటే ప్రశాంతంగా బ్రతకొచ్చన్నది బైబిలు భరోసా. జీవితంలో సంతోషాలతో సమాధానాలతో నిండుతుందన్న ఆశ క్రైస్తవులది. యేసుక్రీస్తు మీద ఇంత నమ్మిక కలుగుటకు కారణం ఆయన జీవనంలో ఎప్పుడూ తన కోసం ఆలోచించుకోలేదు. నిజదేవుని నమ్ముకుంటే ఎంత మేలో తెలియజేసారు. ఆఖరుకు దేవుడు మనకు తండ్రియని కూడా యేసుక్రీస్తే మొట్టమొదట ఈ లోకానికి తెలియజేసారు. అందుకే దేవుడు ఆయనకు ఈ లోకాన ఎవరికి లేని మహిమను ఇచ్చారు. అది నిత్యం నిలుస్తుంది. యేసుక్రీస్తు జీవితంలో ఎదురైన కష్టాలకు మించిన కష్టాలు మనకు సంభవిస్తాయా? ఒకసారి ఆలోచించండి. ఆయనకున్న కష్టసుఖాలన్నీ దేవునితో చర్చించేవారు. ప్రతి దాన్లో విజయం సాధించేవారు. నేడు ఆ విజయాలే లోకానికి ఎంతో గొప్పగా, మాదిరిగా కన్పడుతున్నాయి. అలాగే కష్టాలు వస్తే దేవుడు అవి మనకు పెట్టిన పరీక్షలని అనుకోవాలే గాని విశ్వాసం కోల్పోకూడదు. అలాగే దేవుడు కూడా విశ్వాసాన్ని వీడి దాన్నుంచి తొలగిపోయేంత శ్రమలను మనకు అనుగ్రహించరు. ఒక కీడు సంభవిస్తే అంతకు వందింతల మేలును కుమ్మరిస్తారు దేవుడు. కాబట్టి మనమందరం నిత్యం మన తండ్రియైన దేవునియందు భయభక్తులు కలిగి ఉండాలి. అప్పుడు తప్పక మేలు పొందుతాం. నిరీక్షణ నమ్మకం ఉన్ననాడే జీవితంలో మేలు పొందగలం! ఇదే మన విశ్వాసం. దాన్ని కొనసాగించేవారు, దేవుని చెంతకు మనల్ని చేర్చేవారు మన ప్రభువైన యేసుక్రీస్తు. అందునుబట్టి 'దేవునికి స్తోత్రము'.

**యెహోవా కొరకు కనిపెట్టుకొని యుండుము**
**ధైర్యము తెచ్చుకొని నీ హృదయమును నిబ్బరముగా నుంచుకొనుము**
**యెహోవా కొరకు కనిపెట్టుకొని యుండుము.★**

## దేవుని పిల్లల లక్షణం..!

**క్రైస్తవులు ఎవరికైనా ఇవ్వాల్సింది డబ్బైనా, మరేదైనా వారొచ్చి అడిగితే ఇస్తారా? వారిని పలుసార్లు తిప్పించుకుని ఇస్తారా? వారిని పిలిచి ఆదరించి ఇస్తారా? లేక వారి దగ్గరకెళ్లి ఇస్తారా? మొదటి రెండు ప్రశ్నలకు సరిపోయినవారు సాతాను పిల్లలు! చివరి రెండు ప్రశ్నలకు సరిపోయిన వారు దేవుని పిల్లలు!! నానా విధములైన 'పరిచర్యల' ద్వారా మనం పొందే ప్రతి 'చిన్న' మేలుకూ తగిన విధంగా స్పందించాలి. దాన్ని కలిగించిన 'ప్రతి పరిచర్యకు' చాతనైనంత మట్టుకు సహకరించాలి. వారడిగితే కాదు ఇవ్వాల్సింది, అడక్కమునుపే ఇచ్చుటే క్రైస్తవ్యం. క్రీస్తు బైబిలు ద్వారా మనకదే నేర్పారు. అపొస్తలులు ఎవర్నీ అడగలేదని రాయించారు దేవుడు. ఆ మాటే తీర్పు తీరుస్తుందని భయభక్తులతో క్రైస్తవ్యాన్ని మన బ్రతుకుల్లో లోకానికి చూపాలి. మన బిడ్డలకూ ఆ మాదిరే దీవెనకరమౌతుంది. ఏమంటారు?**

**అవునా? కాదా?**

అనేక క్రైస్తవ ఇండ్లు..
వృద్ధాశ్రమాలను తలపిస్తున్నాయ్ - బ్రదర్ వైకెయార్ రాబోవు 'క్రైస్తవనాడు' ల్లో

# ఉప్పు వేయబడిన జీవితము

**యె**రికో పట్టణపు వారు ఆ పట్టణపు నీళ్లు మంచివి కావని, భూమియు నిస్సారమైనదని ఎలీషాతో చెప్పగా - ఆయన క్రొత్త పాత్రలో ఉప్పువేసి నా యొద్దకు తీసుకొని రండని వారితో చెప్పెను. వారు దాని తీసుకొని రాగా అతడు ఆ నీటి ఊట యొద్దకు పోయి అందులో ఉప్పువేసి - యెహోవా సెలవిచ్చునదేమనగా - **ఆ నీటిని నేను బాగుచేసియున్నాను గనుక ఇక దీనివలన మరణము కలుగకపోవును, భూమియు నిస్సారముగా ఉండదు అనెను. కాబట్టి నేటివరకు ఆ నీరు మంచిదైయుండెను.** 2 రాజులు 2:19-22

యెరికో శపించబడిన పట్టణము. అది లోకం దృష్టిలో అందమైన పట్టణము. దాని ప్రాకారముల పునాదులు 30 అడుగులు లోతుగా వేయబడినవి. ఇశ్రాయేలీయులు **'దేవునిని స్తుతిస్తూ'** ఏడు దినములు ఆ పట్టణము చుట్టూ తిరిగినప్పుడు ఏ ఆయుధము ప్రయోగించకుండానే ప్రాకారములు కూలిపోయినవి: వారు ఆ పట్టణమును కాల్చివేసారు. **"స్తుతిలో అంత శక్తి ఉన్నది".** స్తుతించువారి యెదుట సాతానుడు, అతని అనుచరులు నిలువలేరు. దేవుని పిల్లలకు అవరోధముగా ఉన్న ఆ పట్టణము నిర్మూలమైపోయినది.

ఒక వ్యక్తి యొక్క ప్రవృత్తి అతని ఉన్నతిని నిర్ణయిస్తుంది (Attitude determines Altitude). దేవునిని స్తుతించుట ప్రవృత్తిగా గల వ్యక్తి హెచ్చింపబడతాడు. **"నన్ను ఘనపరచువానిని నేను ఘనపరుస్తాను"** (1 సమూయేలు 2:31). **"స్తుతియాగము అర్పించువాడు నన్ను మహిమ పరచుచున్నాడు గనుక నా రక్షణ అతనికి చూపించెదను"** (కీర్తనలు 50:23). స్తుతించువారు దేవుని కాపుదలను అనునిత్యము అనుభవిస్తారు. దావీదు **"నేను ఎల్లప్పుడు దేవునికి కృతజ్ఞతా స్తుతులు చెల్లించెదను" అని** (కీర్తనలు 53:6) చెప్పుచున్నాడు. "స్తుతించు' ప్రవృత్తి గొర్రెల కాపరియైన దావీదును, మహారాజు స్థాయికి హెచ్చించింది. ఇది స్తుతిలోని ఆశీర్వాదము.

ఎలీషా ఒక భూస్వామ్య కుటుంబానికి చెందిన యవ్వనుడు. దైవజనుడైన ఏలియా తనను వెంబండించమని చెప్పినపుడు అతడు హృదయపూర్వకంగా వెంబడించాడు. ఏలీయా కలిగియున్న దేవుని అభిషేకాన్ని తాను కలిగియుండాలని కోరుచున్నాడు. అందుకు గుర్తుగా ఏలీయా దుప్పటి తనమీద పడాలని ఆశపడ్డాడు. **"ఆశగల ప్రాణాన్ని తృప్తిపరిచే దేవుడు"** అగ్నిరథములలో ఏలీయా పరమునకు వెళ్ళు చున్నప్పుడు అతని దుప్పటి ఎలీషాపై పడినది. దేవుని ఆత్మ కార్యాలు ఏలీయా కంటే ఎలీషా సేవాజీవతంలో రెట్టింపు జరిగాయి. ఎలీషా దేనికొరకు ఆశపడ్డాడు? తన గురువైన ఏలీయా మీదనున్న దేవుని శక్తికొరకు; మరి మీరు దేనికొరకు అశపడుచున్నారు? ఈ లోక ఐశ్వర్యము పొందుటయే మీ హృదయాలోచనైతే అది ఎప్పుడైనా రెక్కలు ధరించి ఎగిరిపోవచ్చు. ఆత్మ ఫలములు ఫలించుట మీ వాంఛయైతే, అవి చివరివరకు మీలో ఫలించి, మీకు నిత్యజీవాన్ని అనుగ్రహిస్తాయి.



బిషప్.ఎం.ఎ.పాల్

దైవజనుడైన ఎలీషాను యెరికో పట్టణపువారూ ఏలినవాడా! అని సంబోధిస్తున్నారు. ఇది దైవజనుని పట్ల వారికున్న గౌరవానికి సాదృశ్యం. ఈ దినాలలో సేవచేస్తున్న కొందరు దేవునికి బదులుగా మనుష్యులను ఘనపరుస్తూ సాగిపోవుట వలన **"సమాజములో గౌరవాన్ని"** కోల్పోతున్నారు. ప్రజలు ఎలీషాను గౌరవించుటకు కారణమేమి? అతడు మనుష్యల (రాజుల) ను సంతోషపెట్టుటకు ప్రయత్నించక, దేవునిని మాత్రమే ఘనపరిచినందువలన; తన జీవితాన్ని దేవునికి సజీవయాగముగా సమర్పించుకోవటం వలన; ఈ లోక మర్యాదను అనుసరింపకపోవుట వలననే. దేవునిని సంతోసపెట్టువారైతే మిమ్మును బట్టి దేవుడు ఆనందిస్తాడు; అన్యజనులు సయితం మిమ్మును గౌరవిస్తారు.

యెరికో పట్టణపు నీరు చెడిపోయి ఉన్నదని, భూమి నిస్సారమైనదని ప్రజలు ఎలీషాతో చెప్పారు. దీనివలన ప్రజలు ఎంతో వేదన చెందుతున్నారు. ఈ పట్టణము శపింపబడిన అనుభవాలలో కొనసాగుటకు గల కారణమేమి? **"సత్యమును, కనికరమును, దేవుని గూర్చిన జ్ఞానమును దేశమందు లేకపోవుట వలన దేశము ప్రలాపించుచున్నది; దాని పశువులును, ఆకాశ పక్షులును, కాపురస్తులందరును క్షీణించుచున్నారు"** (హోషేయ 3:1-3). పాపము ఆ పట్టణపు అపవిత్రతకు హేతువైంది. అంతట ఎలీషా వారితో - ఒక క్రొత్తపాత్రను తెమ్మని చెప్పుటను గమనించగలము. 'క్రొత్తపాత్ర' శుద్ధీకరించబడిన హృదయమును తెలియజేస్తుంది. పాపపు స్వభావముతో నింపబడిన హృదయమును ప్రభువైన యేసుక్రీస్తు రక్తం మాత్రమే పవిత్రపరచగలదు.

ప్రభువైన యేసుక్రీస్తు - **"మీరు లోకమునకు ఉప్పయి ఉన్నారు"** (మత్తయి 5:13) అన్నారు. ఉప్పు వేయబడిన జీవితము ఎలా ఉంటుంది?

<u>ఉప్పు తన స్వీయ లక్షణాన్ని కోల్పోతుంది:</u>

**"ఎవడైనను క్రీస్తునందున్నయెడల వాడు నూతన సృష్టి; పాతవి గతించెను, ఇదిగో క్రొత్తవాయెను"** (2 కొరిథి 5:17). యేసు ప్రభువును రక్షకునిగా అంగీకరించిన వ్యక్తి దేవుని వాక్యముతో (ఉప్పుతో) నింపబడినప్పుడు అతడు క్రీస్తును ప్రతిబింబింవజేయంగలడం; అప్పటివరకు అతనిలో ఉన్న అహంకారము, గర్వము, స్వార్థము, అసూయ, ద్వేషము మొ॥గు శరీరకార్యాలు నశించిపోతాయి. అతడు నూతన సృష్టిగా మారి సమాజములో ఇతరులకు తన జీవితం ద్వారా క్రీస్తును ప్రత్యక్షపరచగలడు. ఇంకనూ స్వచిత్తము ఒక వ్యక్తిలో క్రియ చేస్తూ ఉంటే అతడు ఉప్పువేయబడిన (క్రీస్తును కలిగిన) జీవితము కలిగినవాడు కాదు అని గ్రహించవచ్చు. దైవజనుడైన పౌలు దమస్కు మార్గములో క్రీస్తును ఎదుర్కొన్నప్పుడు అతనిలో ఉన్న గర్వము, అహంకారము, ప్రేమహీనత, ద్వేషము హరించిపోయాయి. తాను ద్వేషించిన **"యేసు"** ను **దేవుని కుమారుడని** అనేక ప్రాంతంములలో సాక్ష్యమిచ్చాడు.

<u>ఉప్పు రుచినిస్తుంది:</u>

**క్రొత్త పాత్రలో ఉప్పు తీసుకొనివచ్చి, ఆ నీటి ఊటలో వేయగా నీరు మంచిదైపోయి, భూమి సారము కలిగినదిగా మారెను (2 రాజులు 2:22).** పాపపు ఊబిలో ఉన్నవారు శాపగ్రస్తమైన జీవితాన్ని గడుపుతూ ఉంటారు. వారి ప్రవర్తన అంతయూ అపవిత్రతో నిండియుంటుంది. అలాంటివారు దేవునితోను మానవులతోను సమాధానముగా ఉండలేరు. వారు స్వార్థపరులుగాను, అహంకార స్వభావమును కలిగిన వారుగాను ఉంటారు. అలాంటి వారి జీవతములు వాక్యమయున్న క్రీస్తుతో నింపబడినపుడు అది రుచికరమైన జీవితము అవుతుంది. వారి సాక్ష్యము పరిమళిస్తుంది.

దైవజనుడు చెడిపోయిన ఆ ఉటలో ఎప్పుడైతే ఉప్పు వేసాడో, ఆ నీరు రుచికరముగా మారినది. ప్రజలు అందరూ సంతోషించారు. భూమి సస్య శ్యామలమయింది. ఉప్పు - నీటిని రుచికరముగా మార్చినది. ప్రతి వంటకములోను తగుమాత్రం ఉప్పువేస్తేనే రుచిగా ఉంటుందని అందరికీ తెలుసు. ఉప్పులేని వంటకం రుచినివ్వదు కదా! అలాగే దేవుని వాక్యమైయున్న క్రీస్తు (ఉప్పు) ఒక వ్యక్తి జీవితంలో ప్రవేశించినపుడు అతడు అనేకులకు ఆశీర్వాదకరంగా ఉంటాడు; కారణం మోసకరమైన అతని హృదయమును క్రీస్తు శుద్ధిచేసినందు వలననే. యేసుక్రీస్తు ఎవరి జీవతంలో ప్రవేశిస్తాడో వారిజీవితం ఫలభరితంగా ఉంటుంది. వారు నశించబోవు లోకానికి దీవెనకరముగా ఉంటారు.

<u>ఉప్పు నిరుపయోగమైన దానిని ప్రయోజనకరముగా చేస్తుంది:</u>

**మీ సంభాషన ఉప్పు వేసినట్లు కృపాసహితముగా ఉండాలి (కొలస్సీ 4:6).** ఈ దినాలలో యేసు ప్రభువును విశ్వసించిన వారి మాటలు, ఆలోచనలు, దర్శనములు ఆయనను మహిమ పరచునట్లు లేకపోవుట శోచనీయం. దేవుని వాక్యముతో మీ హృదయము నింపబడియుంటే మీ ప్రవర్తన, మీ తలంపులు, మీ సంభాషణ దేవుని వాక్యానుసారమైనదిగాను, అనేకులకు ఆదర్శముగాను ఉంటాయి.

ఉప్పు వేయబడిన జీవితము ఇతరుల జీవితాలను ప్రభావితం చేస్తుంది. ఉప్పులేని జీవితం ఇతరులను పాడుచెస్తుంది. మీ సాక్ష్యము సమాజాన్ని ప్రభావితము చేయలేకపోతే, నిస్సారమైన ఉప్పువలె మీరు త్రొక్కివేయబడతారు. అలాంటి దుస్థితి క్రైస్తవులమని చెప్పుకుంటున్నవారికి కలుగకూడదని నా ప్రార్థన.

పెంతెకొస్తు పండుగ దినాన పరిశుద్ధాత్మ దేవుడు మేడగదిలో ఉన్నవారిని దర్శించినపుడు వారు క్రొత్త భాషలు మాట్లాడారు. జీవజలములు వారిలోనుండి ప్రవహించగా 3 వేల జీవితాలకు క్షేమాభివృద్ధి కలిగింది.

<u>**ఉప్పు భద్రపరుస్తుంది:**</u>

**క్రీస్తు యేసునందున్నవారికి ఏ శిక్షావిధియు లేదు (రోమా 8:1).** ఉప్పు ఒక పదార్థమును నిల్వ చేయుటకు దోహదపడుతుంది. ఈజిప్టు లాంటి దేశాలలో మృతదేహాలను (మమ్మీ) భద్రపరచడానికి వాడే పదార్థాలలో ఉప్పు ప్రముఖమైనదిగా చెప్పవచ్చు. నశించిపోయే మానవాళిని క్రీస్తు ఆయన కృపలో భద్రపరుస్తాడు. పాపము వలన వచ్చు జీతము మరణము కాగా, క్రీస్తును కలిగియున్నవారు నిత్యజీవానికి వారసులవుతారు. క్రీస్తు వారిని అంతం వరకు భద్రపరుస్తాడు. ఆయనకు అప్పగించబడిన దానిని అంతము వరకు కాపాడుటకు శక్తి గలవాడు **(2 తిమోతి 1:12).**

ప్రియులారా! లోకానికి ఉప్పయియున్న మీరు ఆత్మలభారంతో పరుగెత్తాలి. అప్పుడు మీ ప్రయాస, మీ ప్రవేశము వ్యర్థము కాదు. మీ జీవితం రుచికరమైనదిగా, స్వబుద్ధిని ఆధారము చేసికొననిదిగా, నశించిపోతున్న వారిని ప్రభువైన యేసుక్రీస్తు వైపు నడిపించేదిగా, ఇతరులకు క్షేమాభివృద్ధిని కలిగించునదిగా ఉండాలని నా ఆకాంక్ష. దేవుడు మిమ్మును దీవించును గాక!

## క్రైస్తవ్యాన్ని భ్రష్టుపట్టిస్తున్న నాయకులు.. సేవకులు?!

పరిశుద్ధ గ్రంథంలో దేవుని ఆలోచనలు ఒకలా ఉంటే తద్విరుద్ధంగా లోకాలోచనలతో నిండుకొని దేవుని సంకల్పానికి తద్వారా 'క్రైస్తవ్యానికి భ్రష్టుపట్టిస్తున్న నాయకులు.. సేవకులు' తెలుగు రాష్ట్రాల్లో ప్రతి జిల్లాలోను ఉన్నారన్నది విశ్వసనీయ సమాచారం. అందు పాతతరం వారేగాక క్రొత్తతరం వారూ ఉన్నారని తెలుస్తోంది. అలాంటివారు చేస్తున్నవి ఎంతవరకు వాక్యానుసారం? అని ప్రశ్నిస్తున్న వారెందరో! అందుకు జవాబుగా ఆ యా నాయకులు.. సేవకుల పరిచర్యలను వారి ఫొటోలతోబాటు వారి సంస్థల పేర్లను తెలుపుతూ వాక్యానుసారంగా 'క్రైస్తవనాడు' వివరించనుంది. ముందుగా విశాఖపట్నం, హైద్రాబాద్, విజయవాడ ప్రాంతాల వారిని గురించి పాఠకులు అతి త్వరలో చదువగలరు. సేవను గురించి దేవుని ఉద్దేశ్యం అలా ఉంటే వీరు ఇలా చేస్తున్నారా అని ఆ వివరణలు చదివినవారు ఆశ్చర్యపోక తప్పదు. నిజాయితీగా దేవుని కోసం ఆత్మలను సంపాదించే సేవకులెవరో, ఆస్తులు సంపాదించడం కోసం సేవ ముసుగేసుకున్నదెవరో మీకు సులు వుగానే తెలిసిపోతుంది! చదవండి.. సత్యాసత్యాలు ఎరగండి!! మీ స్పందనా తెలపండి!!! - బ్రదర్ వైకెయార్.

## క్రైస్తవనాయకుల ముసుగులో అనేక విధాల దోపిడీ!

- ❑ **ప్రముఖరాజకీయ నాయకులతో ఫోటోలు** ❑ **మీ గురించే మా పోరాటాలు**
- ❑ **మా పోరాటకమిటీ మీ సంస్థలకు దన్నుగా ఉంటుంది.** ❑ **మీ స్థలాలు, చర్చిల గొడవలు మేం తీరుస్తాం.**
- ❑ **మాకు ఫలానా నాయకుడు లేక నాయకురాలు అండ..** మొదలగు అనేక రకాల భరోసాలిస్తూ అమాయకులను, అత్యాశగల క్రైస్తవులనూ దోచేస్తున్న దోపిడీదారులపై 'క్రైస్తవనాడు' కథనాలు! రెండు తెలుగు రాష్ట్రాల్లోను ఇలాంటి దోపిడీదారులున్నట్లు సమాచారం. 'క్రైస్తవనాడు' వారిపై దృష్టి సారించింది. వీలును బట్టి వివరించ సంకల్పించాం! చదివి అట్టివారి బారిన పడకండి. అనేకులను పడనివ్వకండి. మీరట్టి మోసగాళ్ళ బారిన పడరాదన్నదే 'క్రైస్తవనాడు' కోరిక. అందుకే మా వివరణలు. అలాంటి దోపిడీదారులకు బైబిల్లో అసలు వాక్యావగాహనే ఉండదు. బైబిల్లో దేవుడు ఏం చెప్పారో వీరికి అసలు తెలియదు. అది వీరికి అక్కరే లేదు. వీరికి కావాల్సిందంతా ధన సంపాదనే. పేరుకే ఆ యా నాయకులకు ఆఫీసులు. అందు హంగామానే తప్ప మరేమీ ఉండదన్నది అనేకుల అనుమానం. ప్రతి వారి సందేహాలకు చెక్ పెట్టాలన్న 'క్రైస్తవనాడు'కు మీ వివరణలు ఇవ్వండి. ఇప్పటికే ఎవరైనా అలా మోసపోతే మాకు వెంటనే తెలియజేయండి. వాటిని ప్రచురించి సంబంధిత ప్రజా ప్రతినిధులు, అధికారులు దృష్టికి తీసుకెళ్తాం. రండి! 'క్రైస్తవనాడు' సంకల్పానికి చేయూత నివ్వండి. మోసగాళ్ల బారిన ఇకపై ఎవ్వరూ పడకుండేట్లు చూద్దాం. -ఎడిటర్

# 'క్రైస్తవనాడు' స్వస్థతలకు వ్యతిరేకం కాదు

క్రైస్తవబోధకుల్లో అనేకులకు లేఖనావగాహన లేకుండుట వల్ల 'క్రైస్తవనాడు' రాతల్నిబట్టి – 'క్రైస్తవనాడు' స్వస్థతలకు వ్యతిరేకమన్న ప్రచారం చేస్తున్నారు. 'క్రైస్తవనాడు' ఏనాడూ స్వస్థతలకు వ్యతిరేకం కాదు. ఇది అందరూ ఎరగాలన్నది మా కోరిక. చాలా మంది దుర్బోధకులు స్వస్థతల పేరట అమాయక విశ్వాసుల్ని, లేఖనావగాహన సరిగాలేని సేవకుల్ని ఈ విషయంలో మోసం చేయగలుగుతున్నారు. తద్వారా పనికిమాలిన అనగా వాక్య వ్యతిరేక ప్రచారాలు చేస్తూ వ్యాపారస్తులకు మల్లే ధనసంపాదనకై వెంపర్లాడుతున్నారు. అట్టివారందర్నీ ఎందుకు ప్రశ్నించరని మమ్మల్నెందరో అడుగుతున్నారు.

స్వస్థతలు చేస్తున్నామంటూ భ్రమపరచే వారందరూ లేఖన వ్యతిరేకులే. స్వస్థతలు చేస్తామంటూ డబ్బా కొట్టుకుంటూ అమాయక విశ్వాసుల్ని మోసగిస్తున్న బోధకుల్లారా! మీ బలవంతంచేత గాని, వారికి మీ పైనున్న గుడ్డి ఆరాధన వల్లగాని స్వస్థతనొందామని చెప్పేవారెందరో ఉండొచ్చు. వారందరి అడ్రస్సులు 'క్రైస్తవనాడు'కి పంపగలరా? లేకుంటే అదే వేదికపై ప్రకటించగలరా? నిజంగా వారు స్వస్థత పొందితే అడ్రస్సులిచ్చేందుకు వెనుకాడాల్సిన అవసరం ఉండదు. సంతోషంగా ఇస్తారు. వారు పొందిన స్వస్థతను మేం మరింత మందికి 'క్రైస్తవనాడు' ద్వారా చేరవేస్తాం. ఇందుకు మాదిరి మాకు వాక్యమే. "యేసు ఓ వ్యక్తిని స్వస్థపరచి ఎవరికీ చెప్పొద్దన్నారు. అయినా ఆ వ్యక్తి ఆ సంతోషాన్ని అందరితో పంచుకున్నాడు." అతడు చేసింది తప్పు అయితే యేసు అతడ్ని గద్దించే వారే! కాని, గద్దించలేదు. ఈమధ్య టివిల్లో 'న్యూమరాలజీ' అంటూ పేరులో అక్షరాల మార్పుతో మంచి భవిష్యత్తు వస్తుందన్నవారే – తమ వలన బాగుపడినవారంటూ కొందరి అడ్రస్సులు ఫోన్ నెంబర్లు ఇస్తున్నారు. ఇదెందుకు ఇక్కడ ప్రస్తావించానంటే, మా స్వస్థత మాయిష్టం, ఎవరికీ తెలియాల్సిన అవసరం లేదంటూ మాకు అడ్రసులివ్వకుండా తప్పించుకోజాలకుండుటకే.

**టివిల్లో చూపబడేట్లు నిజంగా స్వస్థతలు జరిగితే ఇక దేశంలోనే కాదు గాని ప్రపంచంలోనే హాస్పిటల్స్ అక్కర్లేదు. ప్రజలు తీర్థయాత్రలా వీరున్న చోటికి వచ్చేసేవారు. ఊర్లకు ఊర్లే వీరి వాకిట వాలిపోయేవి. ప్రభుత్వాలకు ప్రభుత్వాలే దాసోహమయ్యేవన్నది వాక్యంలో పట్టున్నవారి విమర్శ. అవునో కాదో ఆలోచించండి! ప్రభువే రోగికి వైద్యుడు అవసరమన్నారన్నది గమనార్హం.**


## టి వి స్క్రీన్ ముడితే రోగాలు తగ్గవు!

ఇది 'క్రైస్తవనాడు' చాలెంజ్! టివి స్క్రీన్ ముడితే రోగాలు తగ్గాయన్నది అపోహ. భ్రమపరచు ఆత్మకు దాసులే ఆ విధంగా ప్రజల్ని భ్రమకు గురిచేస్తారు. లోగడ బిషప్ అయిన ఓ బోధకుడు సోమవారం ఉదయం వేళలో క్రైస్తవేతర చానల్లో తమ కార్యక్రమాన్ని ప్రసారం చేసేవారు. అప్పటికింకా క్రైస్తవ చానళ్లు తెలుగులో రాలేదు. అప్పటికి 'క్రైస్తవనాడు' ప్రారంభించబడలేదు. నేను చూసిన సంగతి మీకు చెబుతున్నా. ఆ బోధకుడు గుంటూరు వాసి. స్వస్థతలు జరగాలంటే ఆయన అప్పట్లోనే టివి స్క్రీన్‌పై ఓ చెయ్యి, మరో చెయ్యి రోగమున్నచోట పెట్టుకోమనేవారు. ఓ సహోదరుడో ఎవరో ఆయన్ని ఫోన్లో అడిగారట! తన్నెవరో అడిగిన విషయాన్ని ఆయనే ఆ ప్రసారంలోనే తెలిపారు. అందువల్ల ఆయన మాట ఇలా మారింది.. 'ఇకపై మీ చెయ్యి ఒకటి రోగమున్న చోట పెట్టుకోండి, మరో చేయి ఆకాశం వైపు అనగా దేవుని వైపు ఎత్తి ప్రార్థించండన్నారు.' అలా ఎవరో హెచ్చరించితే దేవుని ఎదుట తన్ను తాను తగ్గించుకున్న ఆ దైవజనుడు ఇప్పుడు లేరు. ప్రభువునందు నిద్రించారు. అట్టి గొప్ప దైవజనులున్న తెలుగు రాష్ట్రాలు మనవి. మనకెందుకు లోకాతిశయాలకై వెంపర్లాటలు? ఆలోచించాలి! బైబిలు చెప్పిందే నిజం. దాన్నే నమ్మాలి.

దేవుని వాక్యమే స్వస్థతనిస్తుంది. **'నీ వాక్యమే సర్వశరీరమునకు ఆరోగ్యమునిచ్చును'.** అంటుంది బైబిలు ఆ వాక్యం మన'లో' ఉండాలి. ఉంటే ఏ రోగముంటే మనకేం? దేవుడున్న మన జీవితాలు ఎంత ధన్యమైనవోనన్నది ఎరిగి సేవచేయాలన్నది తెలిపేందుకే మా ఈ రాతలు. ఎలీషా రోగిగానే మరణించారని బైబిలు చెప్పుటలేదా? ఆయన రోగముక్తికై వెంపర్లాడారని ఒక్క వచనమైనా బైబిల్లో ఉందా? దేవుని సేవకై అహర్నిశలు శ్రమించాడాయన. అప్పుడే మనమెలా ఉన్నామో అలాగే దేవుడు తన సేవకు మనల్ని వాడుకోగలరు.

సేవకుల్ని లోకానికి పంపుతూ స్వస్థతలు చేయండర్రా అనలేదు యేసుక్రీస్తు. సువార్త చేయమన్నారు. తద్వారా స్వస్థతలు, సూచకక్రియలు వెంబడిస్తాయన్నారు. సువార్త చేయుటంటే 'క్రైస్తవులకు' చెప్పుటేకారాదు. క్రైస్తవేతరులకు యేసుక్రీస్తుని ప్రకటించుటే సువార్త. మరి ఈ బోధకులు ఏనాడైనా సువార్త చేస్తున్నారాయన్నది ప్రశ్నే! చేస్తేనే క్రీస్తుకి శిష్యులు. లేకుంటే సాతాను సంబంధీకులేనన్నది 'సత్య'దూరంగాదు. స్వస్థతావరాలు గలవారమని చెప్పుకునే వారెందరో రోగాలతో మునుపు పోయారన్నది నిజం. అందుక్కారణం – వైద్యుడా, నిన్ను నీవే స్వస్థపరచుకో మంటూ యేసు పలికిన మాటే! అట్టి రోగాల బారినపడి స్వస్థతావరం ఉందన్నవారు చనిపోతే ఇతరుల దృష్టిలో చులకనైపోమా అని ప్రశ్నిస్తున్నారు లేఖన భావమెరిగినవారు. లేఖన భావమెరిగి బోధించే వారి హితవు వినుట అట్టివారందరికీ శ్రేయస్కరం. **('క్రైస్తవనాడు'ల్లో సంచలనాత్మక విశ్లేషణలు పాఠకులు ఇప్పటికెన్నో చదివారు. ఇకముందూ మరెన్నో చదవగలరు. లేఖనమే మనకు ప్రామాణికం.)**

**సిలువ రూపాన చెక్క, ముళ్ల కిరీటంలా చక్రం, దానికో చున్నీలా కన్పడే వస్త్రం అందంగా కన్పడొచ్చు. కన్పడినంత మాత్రాన అవి క్రీస్తుకు సాదృశ్యం కాదు. సారూప్యాలు అసలేకావు. యేసుని స్ఫురణకు తెచ్చే మానవరూపం ఆ సిలువనే చెక్కపై లేకుంటే దానికి విలువేంటన్నది బైబిల్లో పట్టున్నవారి మాట. అలా చూపుతూ బోధించు వారికి అది తెలిసేదెన్నడో?**





## పరిశుద్ధాత్మ అంటే పావురమా?!

పరిశుద్ధాత్మున్ని 'పావురము' గా అనగా ఓ 'పక్షి' గా మార్చిన పూర్వతరం వారికి, దాన్నే 'గుడ్డి' గా అనుసరిస్తూ ఇప్పటికీ చెబుతూ, టివిల్లో చూపుతున్న వారిని ఏమనగలం? బైబిల్లో "నా సేవకుని కంటే 'గుడ్డివాడెవడు' అని దేవుడన్నట్లు" మనం అనగలం! ఇంకా ఏమనగలమోరాబోయే 'క్రైస్తవనాడు' పేపర్లలో వివరిస్తాం. ఆ యా బోధకుల(?) ఫోటోలతో సహా! చదివి వీలున్నంత మందితో ఆ యా విషయాలు పంచుకోవాలని కోరుతున్నాం. ఇది చదివి మార్పు చూపుతున్నవారినిబట్టి దేవునికి స్తోత్రము చెల్లిస్తున్నాం - బ్రదర్ వైకెయార్.

# తండ్రియైన దేవుడు - కుమారుడైన దేవుడు

యేసుని తండ్రి అనుట, తండ్రి కుమార పరిశుద్ధాత్మ ఒక్కరే అనుటా దుర్బోధే! **ఇద్దరూ ఒక్కరే అన్నది దుర్బోధ!**



పాస్టర్
శివశంకర్ లాజరస్
విశాఖపట్నం

'దేవుడు' – ఈ పదం ప్రపంచాన ఉన్న ఆస్తికులందరికి అత్యున్నతమైనది. ఒక్కో భాషలో అక్షరాలనుబట్టి పలుకుటలో మార్పులుండవచ్చు. కాని, ఆ అక్షరాల 'భావం' మాత్రం ఒక్కటే అన్నది నిజం.

లోకాన జనులు తమకు కష్టనష్టాలొస్తే – దేవుడా మాకేంటి ఈ స్థితి అనుట వింటుంటాం. మనమూ అనేకసార్లు అనే ఉంటాము కదా! దేవుడు సర్వజనులకు తండ్రి అని బైబిలు చెబుతుంది. అందువల్ల జనులు కష్టాలతో 'దేవుడు' అని తనకు మొర్రపెట్టినప్పుడు వారికి ఆదరణ కలుగుతుంటుంది. సాక్ష్యాల ద్వారా వారు ఆ సంగతి తెలుపుతుంటారు. లోకంలో ఏదో ఓ పేరుతో దేవున్ని కొలిచేవారు సహితం తమ బాధల్లో ఆ పేరున దేవున్ని పిలువక, దేవుడా అనే పిలుస్తుంటారు. తామ కష్టనష్టాలను తెలుపుతుంటారు. అవి తీరిన తర్వాత మాత్రం ఎవరైనా తము పూజించే దేవుని పేరుకు ఆ ఘనతను ఆపాదించుటా చూడగలుగుతున్నాం. కష్టాలొస్తే దేవుడు; తీరిన తర్వాత 'దేవుడు' అనేపదం మాయమై పేరు వచ్చి చేరుతుంది. క్రీస్తుని నమ్మకమునుపు మనమూ ఎన్నో సార్లు ఇలా చేసేఉంటాం. ఆలోచించాలి! ఇదో అంశం. ఇది అందరికీ వర్తిస్తుంది.

ఇక మరో అంశం క్రైస్తవులకు సంబంధించినది. క్రైస్తవుల్లో చాలామంది తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్ముడు ఒక్కరే అని నమ్ముతారు. ఇది చాలా తప్పు. తండ్రియైన దేవుడు వేరు, కుమారుడైన యేసుక్రీస్తు వేరని బైబిలంతా కనబడుతున్నా గ్రహించకపోవుట బాధాకరం. అందుకు కారణం – మనకు ముందు తరం వారు విదేశీయుల మాటల్ని ప్రామాణికంగా తీసుకుని చేసిన బోధలే! వాటివల్లే క్రైస్తవ్యంలో 'తండ్రి, కుమారులు ఇద్దరు కాదు, వారొక్కరే అన్నది ప్రబలిందని అనేకులు చెబుతుంటారు.

ఇది చదివిన తర్వాతైనా మీరు బైబిలు పరిశీలించి చదవాలని కోరుతున్నా. తండ్రి తండ్రే, కుమారుడు కుమారుడే! దీన్ని నమ్మని వారందరు యేసుని, అపొస్తలులుని అబద్ధీకుల్ని చేస్తున్నారని ఎరగాలి. యేసు అనేక సందర్భాల్లో తండ్రిని గురించి చెప్పారు. తండ్రిని, నన్ను ఎరిగితేనే నిత్యజీవమనీ యోహాను సువార్త 17:3లో చెప్పారు. అలాగే పౌలు, ఇతర శిష్యులూ తమ పత్రికల్లో తండ్రి, కుమారులిద్దరి గురించి విడిగానే వ్రాసారు. అవన్నీ అబద్ధాలేనా? అలా అనాలంటే ఎంత తెగింపు ఉండాలి? ముందుతరం వారలానే చెప్పారు, మాకదే చాలు అనుకోవడాన్ని బైబిలు ఒప్పదు. చదువుల్లో మార్పు, జీవన విధానంలో మార్పు చూపుతున్నారు. శాస్త్రవేత్తలు సహితం ప్రతిపాదించిన పాత సిద్దాంతం తప్పని తర్వాతి దినాల్లో నిరూపించబడితే, మనలో అనేకుల్లా భేషజాలకుపోకుండా ప్రపంచానికి ప్రస్తుతం ఎరిగిన దాన్నే చెబుతున్నారు. మన చుట్టూ అందరూ ఆఖరుకి మనలో అనేకులు సహా 'సత్యము' నిరూపించబడినప్పుడు నమ్ముతున్నారు. మార్పు చూపుతున్నారు. అనవసర ఆధిక్యతలకై వెంపర్లాడేవారే మార్పునొందక వివాదాలు రేపుతుంటారు. 'సత్యము' ఏం చెబుతుందో దాన్ని చెప్పేవారు పెద్దవారైనా, చిన్నవారైనా, పురుషులైనా, స్త్రీలైనా ఎటువంటి బేధం చూపకుండా నమ్మాల్సిందే.

క్రైస్తవుల్లో 'తండ్రియైన దేవుడు – కుమారుడైన దేవుడు' ఒక్కరే అని బోధించేవారందరూ ఆ ఇద్దరూ వేర్వేరని ఎంత వేగంగా గ్రహిస్తే వారికంత మేలు. తద్వారా 'సత్యము' మరింతగా అవగాహన చేసుకునేందుకు వారందరికి అవకాశముంటుంది. చాలా చోట్ల వాక్యవ్యతిరేక బోధలు సాగుటవల్ల వాటినిబట్టి ఇతరులు బైబిలును తప్పంటున్నారు. దేవుడని చెప్పబడిన వాక్యాన్ని ఎవరు తప్పుపట్టినా అందుక్కారణము మనలో అనేకులు బోధించే దుర్బోధలే!

**Raj 'n' Raj's Charitable Trust**

**Regd. No. : 297/2016**



# రాజ్ 'ఎన్' రాజ్స్

రి.నెం.: 297/2016 **ఛారిటబుల్ ట్రస్ట్**

**మా**కున్నంతలోనే అవసరాల్లో ఉన్న ఎందరికో సహకరించుట మొదట్నుంచి మాకు అలవాటు. ప్రభువైన యేసు కృపవల్ల దేవుని దయతో క్రీ.శ.2006లో 'క్రైస్తవనాడు' పేపరు ప్రారంభమైంది. అప్పట్నుంచి దేవుని దయ మనుష్యుల దయతో 'క్రైస్తవనాడు' వర్థిల్లుతూనే ఉంది. అలా వర్థిల్లినకొలదీ సేవా కార్యక్రమాలు పెంచుకొంటూ వచ్చాం. ఇకపై ఆ యా కార్యక్రమాలు మరింత విస్తరించేందుకు శ్రీమతి మంగమ్మ ఫౌండర్‌గా ప్రారంభమైనదే "రాజ్ 'ఎన్' రాజ్స్ ఛారిటబుల్ ట్రస్ట్" అని సవినయంగా అందరికీ తెలియజేస్తున్నాం. ఈ ట్రస్ట్‌కు ఎవరు ఎటువంటి సహకారమందించినా ఆ యా సహకారాలు అవి అందాల్సినవారికి నేరుగా.. సక్రమంగా.. అందేట్లు చేయడమే మాకోలక్ష్యం. అందుకు మా ప్రయత్నం మేం చేస్తాం. మీ కుటుంబ ప్రార్థనా సహకారాలు ఆ పనిలో మాకెంతో తోడ్పడగలవు. మేం ఏ కార్యక్రమం జరిపినా అది దేవునికి మహిమ తెచ్చేట్లు, సహకారం పొందేవారు సంతోషించేట్లు, ట్రస్ట్‌కు సహకరించేవారు మెచ్చేట్లు, తద్వారా అందరూ దైవాశీర్వాదాలు పొందేట్లుండాలన్నది మా ఆశ. అందుకే మీ ప్రార్థనలు కోరుతున్నాం. వీలునుబట్టి మరిన్ని విషయాలను మీతో పంచుకొంటూనే ఉంటాం. **యేసు కృపలో మనందరి తండ్రియైన దేవుడే సాక్షిగా.. ప్రభుసేవలో.. ప్రజాసేవలో..**

**మీరు అభిమానించే మరియు మీకోసం కుటుంబ ప్రార్థనలో ప్రతిదినం గుర్తుచేసుకొనే...**

**– బ్రదర్ వైకెయార్ & ఫ్యామిలీ,** తెలుగు రాష్ట్రాలు.

# కోపము

హృదయములోనుండి జీవధారలు బయలుదేరుతాయి కాబట్టి నీ హృదయమును భద్రముగా కాపాడుకోవాలి. హృదయములో దాగియుండి నీ జీవితమును పతనము చేసే మరియొక పాపము 'కోపము'. కోపపడుడి గాని పాపము చేయకుడి. కొన్ని మంచి కార్యములు కొరకు కోపగించినా వెంటనే కోపము తొలగించుకోవాలి. నీవు ఎప్పుడూ కోపగిస్తుంటే నీలో నున్న పరిశుద్ధాత్మ దేవుడు దు:ఖపడి నిన్ను విడిచిపోతాడు. నరుని కోపము నీలో ఉంటే పాపమునకు దారి తీస్తుంది. చేయకూడని కార్యములు చేయడానికి అపవాది నిన్ను ప్రేరేపిస్తాడు. కోపగించినా వెంటనే క్షమించాలి, ప్రేమించాలి. సూర్యుడస్తమించువరకు మీ కోపము నిలిచియుండకూడదు.



డా.జాయ్ చెరియన్
యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్
రాం నగర్, (హైద్రాబాద్)

**"కోపపడుడి గాని పాపము చేయకుడి; సూర్యుడస్తమించువరకు మీ కోపము నిలిచియుండకూడదు. అపవాదికి చోటియ్యకుడి;"**

– ఎఫెసీ 4:26,27

**'కోపము'** ద్వారా కుటుంబములో సంబంధ బాంధవ్యములు దెబ్బతింటాయి. కుటుంబములో మనస్పర్థలు, గొడవలు మొదలై కుటుంబములు విచ్ఛిన్నమవుతాయి. కోపము నీ ఆలోచనశక్తిని నశింపజేస్తుంది. తలిదండ్రులు విచక్షణ లేకుండా పిల్లలను కోపగించడము వలన వారు ఇల్లు వదిలిపోతున్నారు. ఉద్యోగ స్థలములో యజమానుడు కోపగించాడని యౌవనబిడ్డలు క్షణికావేశంలో ఉద్యోగము వదిలిపెడతారు; పస్తులు పడియుంటారు. ఒకవేళ నీ యజమానుడు కోపగించినా సహించి క్షమాపణ అడగాలి. నీ కోపము వలన నష్టపోయేది నీవే. నీవు కాకుంటే నీ స్థానములో వేరొక వ్యక్తి నియమింపబడతారు.

**"ఏలువాడు నీ మీద కోపపడినయెడల నీ ఉద్యోగమునుండి నీవు తొలగిపోకుము; ఓర్పు గొప్ప ద్రోహకార్యములు జరుగకుండ చేయును."**

– ప్రసంగి 10:4

కొందరు కోపము, ఆవేశము ద్వారా ఆత్మహత్యలు చేసుకుంటారు. ఇతరులను హత్య చేస్తారు. అందుకే కోపము మానాలి. **"తన కోపమే తనకు శత్రువు, తన శాంతమే తనకు రక్ష"** అని పెద్దలంటుంటారు. అందులో ఎంతో సత్యముంది. పాపములన్నిటిలో కోపమే ప్రధాన పాపమని అన్యులు నమ్ముతారు. పరిశుద్ధ గ్రంథములో కీర్తనకారుడైన దావీదు – **"కోపము మానుము ఆగ్రహము విడిచిపెట్టుము, వ్యసనపడకుము అది కీడుకే కారణము."** (కీర్తన 37:8) అంటాడు. 'Anger is temporary madness' అని ఇంగ్లీష్ భాషలో లోకోక్తి ఉంది. కోపము వచ్చినప్పుడు పిచ్చిగా ప్రవర్తిస్తారు. అరచి కేకలు పెడతారు. ఇల్లంతా గందరగోళము చేస్తారు. సామాన్లు విసిరికొడతారు. పిల్లలను చితకబాదుతారు. కొన్ని గృహాలలో భర్త భార్యను కొడతాడు; కొందరు భార్యలు భర్తను కొడతారు. ఇలాంటి గృహాలలో దైవసన్నిధి ఎలాగుంటుంది? మీరు అపవాదికి చోటివ్వకూడదు. ఒకరు కోపగిస్తే ఇంకొకరు మౌనంగా సహించి కోపము అణచుకోవాలి. అప్పుడు గొడవ అణిగిపోతుంది. కుటుంబములో శాంతి సమాధానము నెలకొని యుండాలంటే కోపము వదిలిపెట్టాలి. నీవు ప్రార్థన చేస్తే – **"సమాధానకర్తయగు దేవుడు సాతానును మీ కాళ్లక్రింద శీఘ్రముగా చితుక త్రొక్కించును."**

– రోమా 16:20

**"సమస్తమైన ద్వేషము, కోపము, క్రోధము, అల్లరి, దూషణ సకలమైన దుష్టత్వము మీరు విసర్జించుడి. ఒకని యెడల ఒకడు దయగలిగి కరుణాహృదయులై క్రీస్తునందు దేవుడు మిమ్మును క్షమించిన ప్రకారము మీరును ఒకరినొకడు క్షమించుడి."** – ఎఫెసీ 4:31,32

దేహము దేవుని ఆలయము, పరిశుద్ధాత్మకు నిలయమైయుంది. నీవు ఎప్పుడూ కోపముతో వ్యసనముతో ఉంటే నీలో ఉన్న పరిశుద్ధాత్ముడు దు:ఖపడతాడు. అందుకే కోపము, క్రోధము, అల్లరి, దూషణ సకలమైన దుష్టత్వమును విసర్జించి ఒకరియెడల ఒకరు దయగలిగి దేవుడు మనలను క్షమించినట్లు మనము ఒకరినొకరు క్షమించాలి. నీ హృదయములో జాలి, కరుణ, దయ నింపుకోవాలి. కోపమును తొలగించుకోవాలి. నీలో కోపము నిలిచియుంటే ఆత్మాభిషేకము పోగొట్టుకుంటావు. సిలువలో వ్రేలాడుతున్న యేసుక్రీస్తును జ్ఞాపకము చేసుకో. ఆయన బాధింపబడినను నోరు తెరువలేదు. తిరుగుబాటు చేసిన వారికై విజ్ఞాపన చేశాడు.

**'కోపము'** నీ దేహమునకు కీడు చేస్తుంది. కోపము వలన సుఖంగా నిద్రపోలేవు. అందువలన నీ శరీరము అలసట, హైపర్ టెన్షన్, గుండెజబ్బులు, అల్సర్, స్టమక్ డిజార్డర్స్ లాంటి వ్యాధులకు నిలయమవుతుంది. పరిశుద్ధాత్మము నిలయముగా ఉండాల్సిన దేహము రోగాల బారిన పడుతుంది. కోపము వలన నీవు తీసుకున్న ఆహారము జీర్ణమవదని, ప్రేగులకు సంబంధించిన వ్యాధులు వస్తాయని వైద్యులు అంటున్నారు. కోపము ద్వారా చర్మ సంబంధిత వ్యాధులు, ఎముకలక సంబంధించిన వ్యాధులు కూడ వస్తాయని వైద్యశాస్త్రము తెలియజేస్తుంది. కాబట్టి కోపము తొలగించుకోవాలి. కోపము వచ్చినప్పుడు ఒకటి నుండి వంద వరకు అంకెలు లెక్కించుమని కొందరు సలహా ఇస్తారు. నన్నడిగితే కోపము నీలో ప్రవేశించకుండ దేవుని వెయ్యి నామములు ధ్యానిస్తుంటే నీ హృదయము ప్రేమతో, స్తుతులతో నింపబడుతుంది.

కోపము వలన నీ ముఖము వికారమవుతుంది. పండ్లు కొరుకుతూ అరుస్తూ దయ్యములాగా మారిపోతావు. యేసు రక్తములో కడుగబడిన నీవు దేవుని ముఖకాంతి కలిగి యుండాలి; అందుకే వెంట వెంటనే క్షమించే స్వభావము కలిగియుండాలి.

**"కయీనును అతని యర్పణను ఆయన లక్ష్యపెట్టలేదు. కాబట్టి కయీనుకు మిక్కిలి కోపము వచ్చి అతడు తన ముఖము చిన్న బుచ్చుకొనగా, యెహోవా కయీనుతో – నీకు కోపమేల? ముఖము చిన్న బుచ్చుకొని యున్నావేమి? నీవు సత్క్రియ చేసినయెడల తలనెత్తుకొనవా? సత్క్రియ చేయనియెడల వాకిట పాపము పొంచియుండును."**

– ఆదికాం. 4:5-7

యెహోవా దేవుడు హేబేలు అర్పణను లక్ష్యపెట్టినందున, అతని సహోదరుడైన కయీను కోపముతో హేబేలును చంపివేస్తాడు. కోపము హత్యకు దారితీసింది. కయీను శాపగ్రస్తుడై పోయాడు. కోపము నీ హృదయములో ప్రవేశించకుండ నీ హృదయమును దేవుని వాక్యముతో నింపుకోవాలి. కోపము హత్యకు కారణమయింది.

**"కోపిష్ఠుడు కలహము రేపును ముంగోపి అధికమైన దుష్క్రియలు చేయును."**

– సామెత 29:22

మనస్సులో దేవునికి చోటివ్వకుంటే చేయరాని కార్యములు చేయుటకు దేవుడు భ్రష్ట మనస్సుకు అప్పగిస్తాడు. అందుకే నీ హృరయముంటే కోపముంటే తొలగించుకోవాలి.

"మృదువైన మాట క్రోధమును చల్లార్చును. నొప్పించు మాట కోపమును రేపును." – సామెత 15:1

మృదువైన మాటలు కోపమును చల్లార్చుతాయి.



ప్రొఫెసర్ పి.శామ్ కుమార్ 9 666 444 222
డైరెక్టర్ ఎ.పి.బైబిల్ థియోలాజికల్ యూనివర్సిటి,
గాజువాక, విశాఖపట్నం, ఎ.పి.
స్వచ్ఛమైన వాక్యం వినాలని ఉందా.. అయితే ప్రతిరోజు శుభవార్త టి.వి.లో
నిరీక్షణ టి.వి.లో ప్రతిరోజు మధ్యాహ్నం 1:30 ని॥ లకు
వాక్యాన్వేషణ
కార్యక్రమాన్ని చూడండి!

కాబట్టి మన మాటలు మృదువుగా ఉండాలి. ఇతరులను నొప్పించే రీతిగా ఉండకూడదు. ముఖ్యముగా స్త్రీలు ప్రేమగా, మృదువుగా మాట్లాడితే ఆ గృహాలలో ఎంత నెమ్మది ఉంటుంది! కొందరు ఎదుటివారితో చాలా దురుసుగా సమాధానమిస్తారు. కోపము చిన్నగా రగులుకొని ఇల్లంతటిని తగులబెడుతుంది. అసమా ధానము, దు:ఖము, పాపము, శాపమునకు దారితీస్తుంది. అందుకే విశ్వాసికి కోపము తగదు. అందరితో సమాధానముగా ఉండాలి. సమాధానము వెదకి దానిని వెంటాడాలి. శక్యమైతే సమస్త మనుష్యులతో సమాధానముగా ఉండాలి. మేలు చేత కీడును జయించాలి. నీ శత్రువు నీ యింటికి వచ్చినా ప్రేమతో ఆహ్వానించాలి. భోజనము పెట్టాలి.

**"నీ పగవాడు ఆకలిగొనినయెడల వానికి భోజనము పెట్టుము దప్పిగొనినయెడల వానికి దాహమిమ్ము అట్లు చేయుటచేత వాని తలమీద నిప్పులు కుప్పగా పోయుదువు యెహోవా అందుకు నీకు ప్రతిఫలమిచ్చును."** – సామెత. 25:21,22

పగతీర్చుట దేవుని పని. యుద్ధము యెహోవాది. దేవుడు నీ పక్షమున కార్యములు సఫలము చేయాలంటే నీ కోపము అణచుకొని అందరిని ప్రేమించాలి, క్షమించాలి. అప్పుడే నీ జీవితములో దైవకార్యములు చూస్తావు.

కొన్ని సంవత్సరాల క్రిందట దాదాపు 70 సంవత్సరాల వృద్ధుడు నా దగ్గరకు వచ్చి అమ్మా, మా ఇల్లు దర్శించి, ప్రార్థన చేయుమని అడిగాడు. వారి పిల్లలందరికి వివాహములయి ఉద్యోగరీత్యా దూరముగా ఉంటున్నారు. పెద్ద ఇంట్లో భర్త, భార్య మాత్రమే ఉంటారు. కాని వేరు వేరుగా ఉంటారు. 30 సంవత్సరాల నుండి ఆ భార్య అతనితో మాట్లాడము మానేసింది. వృద్ధాప్యములో ఎవరికి వారు ఒంటరిగా గడుపుతున్నారు. నాకు చాలా ఆశ్చర్యమనిపించింది. డఫెన్స్‌లో ఉద్యోగము చేసేటప్పుడు ఆ వ్యక్తి ఏదో చిన్న పాపము చేశాడని ఆమె మాట్లాడటము మానివేసింది. ఆ భార్య ఎంత కఠినత్మురాలంటే భర్తకు గుండె నొప్పి వచ్చి గట్టిగా అరుస్తుంటే కూడా రాలేదు. ఆ వ్యక్తి చనిపోయాడు. ఎంత క్రూరమైన స్వభావము. భార్యాభర్తలంటే ఏకశరీరము. ఒకరు తప్పుచేస్తే వేరొకరు క్షమించాలి. పరిశుద్ధాత్మతో నింపబడితే నీకు కీడు చేసిన వారిని కూడా క్షమించి ప్రేమిస్తావు. దేవుడు మనలను క్షమించిన ప్రకారము మనము ఇతరులను క్షమించాలి. ప్రేమ దోషములను కప్పుతుంది. భర్త కోపగించినా ప్రేమించు, పరిచర్యచేయి, ఆహారము వడ్డించు, నీలోని ప్రేమకు ఆయన కోపము మంచులా కరిగిపోతుంది. దేవుని దీవెనలు అట్టి కుటుంబముల మీద ఉంటాయి. జ్ఞానము కలిగిన స్త్రీగా ప్రార్థనతో, సహనముతో, ప్రేమతో దేవుని వాక్యము మీద నీ గృహము కట్టుకోవాలి.

యేసు ప్రభువు మందిరములో క్రయ విక్రయములు జరుగుట చూసి వారి బల్లలను పీఠములను పడద్రోసి నా మందిరము సమస్త జనులకు ప్రార్థనా మందిరము, మీరెందుకు దొంగల గుహగా చేశారని వారిని గద్దించాడు. మంచి కార్యము కొరకు ప్రభువు కోపగించాడు. దేవుని కోపము నిమిషమాత్రమే గాని ఆయన దయ ఆయుష్కాలమంత ఉంటుంది. మందిరము పాడు చేస్తున్నారని కోపగించాడు గాని వెంటనే దయతో కనికరముతో నింపబడి కుంటివారిని గ్రుడ్డివారిని స్వస్థపరచాడు.

**"యేసు దేవాలయములో ప్రవేశించి క్రయవిక్రయములు చేయువారినందరిని వెళ్లగొట్టి, రూకలు మార్చు వారి బల్లలను గువ్వలమ్మువారి పీఠములను పడద్రోసి – నా మందిరము ప్రార్థన మందిరమనబడును అని వ్రాయబడియున్నది, అయితే మీరు దానిని దొంగల గుహగా చేసెడివారనెను. గ్రుడ్డివారును కుంటివారును దేవాలయములో ఆయన యొద్దకురాగా ఆయన వారిని స్వస్థపరచెను."** – మత్తయి 21:12-14

దేవుని సేవకులు, నిన్ను నడిపించే కాపరిగా నిన్ను గద్దిస్తే వారిపై అలగడము, మందిరమునకు రాకుండా వారికి వ్యతిరేకముగా మాట్లాడము నీకు దీవెనకరము కాదు. నిన్ను సరియైన మార్గములో నడుపుటకు వారిని ఆత్మాభిషేకముతో నింపి నీకు కాపరిగా నియమించినందుకు దేవుని స్తుతించాలి. నిన్ను గద్దించి బుద్ధిచెప్పి సరిచేసే వారు లేకుంటే పట్టాలు తప్పి ప్రమాదములో పడిపోతావు. అందుకే దావీదు భక్తుడు నీతిమంతుడు నన్ను గద్దించుట నాకు తైలాభిషేకము; అట్టి అభిషేకమును నేను త్రోసివేయను అంటున్నాడు. హృదయములోనుండి కోపము తొలగించుకొని సాధువైనట్టి మృదువైన స్వభావముతో నిండియుండాలి.

**"ఎట్లనగా వారు అతని ఆత్మమీద తిరుగుబాటుచేయగా అతడు తన పెదవులతో కానిమాట పలికెను."** –కీర్తన 106:33

ఇశ్రాయేలు ప్రజలు తిరుగుబాటు చేసినప్పుడు వారిని నడిపించే నాయకుడైన మోషే సహనము కోల్పోయి కోపముతో ద్రోహులారా, అని కానిమాట పలికాడు. మోషే గొప్ప దైవజనుడు; దేవుని చేత ఎన్నుకొనబడిన వ్యక్తి; లక్షలాది ఇశ్రాయేలు ప్రజలను నడిపిస్తున్నాడు. దేవుడు అతనితో ముఖాముఖిగా మాట్లాడుతాడు. భూజనులందరిలో సాత్వికుడు. అయినా క్షణికావేశముతో ప్రజలను ద్రోహులారా అని అనరాని మాట పలికి కనాను రాజ్యము చూడలేకపోయాడు. బండ నుండి నీళ్లు ఇవ్వగలిగింది దేవుడు. మోషే దేవుడు చెప్పినట్లు చేస్తే బండలో నుండి నీళ్లు దేవుడిస్తాడు గాని

**"ద్రోహులారా వినుడి; మేము ఈ బండలో నుండి మీకొరకు నీళ్లు రప్పించవలెనా? అనెను."**

– సంఖ్యాకాం. 20:10

మహాకోపిష్ఠి, జగడగొండి, మూర్ఖుడు, మూర్ఖురాలు అని అనిపించుకోకుండ పరిశుద్ధులు, ఆత్మపూర్ణులు దేవునియందు భయభక్తులు కలిగినవారు అనే సాక్ష్యము ఎంత బాగుంటుంది. అందుకే

**"దేవా, నన్ను పరిశోధించి నా హృదయమును తెలిసికొనుము నన్ను పరీక్షించి నా ఆలోచనలను తెలిసికొనుము నీకాయాసకరమైన మార్గము నాయందున్నదేమో చూడుము నిత్యమార్గమున నన్ను నడిపింపుము."**

– కీర్తన 139:23,24

అని ప్రార్థించాలి. వాక్యమనే అద్దములో నిన్ను నీవు పరీక్షించుకొని నీ హృదయములో పాపముంటే తొలగించుకొని పరివర్తన చెంది పరిశుద్ధ జీవితము జీవించాలి.

**ప్రార్థన :** ప్రభువా, నా హృదయములో నుండి కోపము తొలగించి దీర్ఘశాంతము దయచేయి. పట్టణము పట్టుకొను పరాక్రమశాలి కంటే దీర్ఘశాంతుడు శ్రేష్ఠుడని నీ వాక్యము బోధిస్తుంది. కాబట్టి ఓర్పు, సహనము, శాంతి నాకు దయచేయండి. క్రీస్తు సారూప్యము లోనికి నన్ను మార్చుమని యేసు నామములో అడుగుతున్నాను తండ్రీ! ఆమేన్!

## ప్రత్యేక ఉపవాస ప్రార్థనలు

ప్రతి నెల రెండవ గురు, శుక్ర, శనివారములలో
ఉ॥ 4 గం॥ల నుండి ఉ॥ 7 గం॥ల వరకు
ఉ॥ 10 గం॥ల నుండి మ॥ 1 గం॥ వరకు
సా॥ 5 గం॥ల నుండి రా॥ 8:30 ని॥ల వరకు
స్థలము: యు.పి.ఎఫ్. రాంనగర్ ఆలయములో జరుగును

## సంపూర్ణ రాత్రి ప్రార్థన

ప్రతి నెల ఆఖరి బుధవారము
రాత్రి 9.00 గం॥ల నుండి ఉ॥ 5.00 గం॥ల వరకు
స్థలము: సెంటినరి బాప్టిస్ట్ చర్చ్, సికింద్రాబాద్.

జీవపుమాటలు
టి.వి.కార్యక్రమము



ఆరాధన ఛానెల్ లో
ప్రతి రోజు ఉ॥ 2.00 గం॥లకు
కల్వరి ఛానెల్ లో
ప్రతి రోజు ఉ॥ 5.30 ని॥లకు మరియు
ఉ॥ 10.00 గం॥లకు
రక్షణ ఛానెల్ లో
ప్రతి రోజు ఉ॥ 6.00 గం॥లకు
శుభవార్త ఛానెల్ లో
ప్రతి శుక్రవారము మ॥ 2.30 ని॥లకు
మెట్రో ఛానెల్ లో
ప్రతి రోజు రాత్రి 8.00 గం॥లకు మరియు
ప్రతి సోమవారము ఉ॥ 7.00 గం॥లకు
గాస్పెల్ ఛానెల్ లో
ప్రతి రోజు ఉ॥ 10.30 ని॥లకు మరియు
రాత్రి 7.00 గం॥లకు
ప్రేమ సాక్షి ఛానెల్ లో
ప్రతి రోజు రాత్రి 8.00 గం॥లకు

ప్రార్థన పూర్వకముగా అనుదిన వాగ్దానములతో సిద్ధపరచిన ఆకర్షణీయమైన తెలుగు మరియు ఇంగ్లీషు క్యాలెండరు యు.పి.ఎఫ్. ఆఫీస్‌లో లభ్యమగును. ప్రతి క్యాలెండరు వెల రూ.50/- మాత్రమే

### యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్

1-9-52/E/3, ఈ-సేవకు ఎదురుగా ఉన్న
గౌతమ్ హైస్కూల్ వీధి, మూడవ కుడి మలుపు, రాంనగర్,
హైదరాబాద్-20. ఫోన్: 040-27624030, 27624031

## యు.పి.ఎఫ్. సేవా కార్యక్రమాలు

ఆదివారము : ప్రభాత ఆరాధన
ఉ॥6.00 గం॥ల నుండి 9.00 గం॥ల వరకు
: సండే స్కూల్
ఉ॥7.00 గం॥ల నుండి 9.00 గం॥ల వరకు
స్థలము: యు.పి.ఎఫ్. రాంనగర్ ఆలయములో
: సాయంకాలపు ఆరాధనలు
"ఇంగ్లీష్ ఆరాధన"
సా॥4.00 గం॥ల నుండి 6.00 గం॥ల వరకు &
"తెలుగు ఆరాధన"
సా॥6.00 గం॥ల నుండి 8.30 ని॥ల వరకు
స్థలము: ఉస్మానియా గార్డెన్ ఫంక్షన్ హాల్
జామై ఉస్మానియా రైల్వే స్టేషన్ ఎదురుగా, అడిక్‌మెట్.

సోమవారము : "మదర్స్ ఫెలోషిప్" మరియు
" మెన్స్ ఫెలోషిప్"
సా॥6.00 గం॥ల నుండి రా॥8.30 ని॥ల వరకు
మంగళవారము : "దేవుని నామములు"
ఉ॥10.00 గం॥ల నుండి మ॥1.00 గం॥ వరకు
"బైబిల్ కాలేజి తరగతులు"
సా॥6.00 గం॥ల నుండి రా॥9.00 గం॥ల వరకు
బుధవారము : "బైబిల్ కాలేజి తరగతులు"
సా॥6.00 గం॥ల నుండి రా॥9.00 గం॥ల వరకు
గురువారము : "ప్రకటన గ్రంథ వ్యాఖ్యానము"
సా॥5 గం॥ల నుండి రా॥8.15 ని॥ల వరకు
శుక్రవారము : "ఉపవాస ప్రార్థన"
ఉ॥ 10 గం॥ల నుండి 1 గం॥ వరకు మరియు
సా॥5 గం॥ల నుండి 8.30 ని॥ల వరకు
శనివారము : "వృద్ధుల సహవాసము"
సా॥3.00 గం॥ల నుండి 6.00 గం॥ల వరకు
"యౌవనస్థుల కూడిక"
సా॥6.00 గం॥ల నుండి రా॥8.30 ని॥ల వరకు

ప్రతి రోజు ఉదయకాల ప్రార్థన ఉ॥ 4 గం॥ల నుండి 7 గం॥ల వరకు యు.పి.ఎఫ్. రాంనగర్‌లో జరుగును.

ప్రతి రోజు ఉదయము 5గం॥ల నుండి రాత్రి 9గం॥ల వరకు మందిరము తెరచి ఉంచబడును. వ్యక్తిగతముగా ఆలయములో ప్రార్థనలు చేసుకొనవచ్చును. అవసరతల చొప్పున గృహ సందర్శనములు, రోగుల కొరకు ప్రార్థనలు జరుపబడును. 'దెబోరాస్వరం' పత్రిక చదివి దైవదీవెనలు పొందండి. జాయ్ చెరియన్ గారు ప్రసంగించిన 'దేవుని వెయ్యి నామముల ప్రసంగముల పుస్తకములు'(1 నుండి 7),పాటల సి.డి.లు, ప్రసంగముల ఆడియో సి.డి.లు, వి.సి.డి.లు మరియు 'విశ్వాస యాత్ర కీర్తనలు' (1000 పాటలు) పుస్తకము యు.పి.ఎఫ్. ఆఫీసులో మీకు లభ్యమగును.

యు.పి.ఎఫ్. ప్రార్థన గోపురములో
ప్రతి రోజు ఉ॥ 5.00 గం॥ల నుండి రాత్రి 9.00 గం॥ల వరకు ప్రార్థన జరుగును. మీ ప్రత్యేక ప్రార్థన అవసరతలను మాకు తెలపండి.

యు.పి.ఎఫ్. పరిచర్య కొరకు ప్రార్థించగలరు.
www.joycherian.com
www.unitedpeoplesfellowship.org

హత్యలు చేయకున్నా నరహంతకులం కాగలమా?!

# దేవుడు నరహంతకుల ప్రార్థన వినరు!

- **హత్యలు చేసి రక్తంలో చేతులు తడుపుకున్న వారే నరహంతకులా?**
- **ఏ హత్యా చేయకున్నా మనలో నరహంతకులెందరో లేరా?**

**రక్తంతో తడిసిన చేతుల్లేవా? వారి ప్రార్థన దేవుడు వినరు.**



పాస్టర్ ఎం.మోహనరావు
విశాఖపట్నం

ప్రియులారా! మనలో అనేకులు చేస్తున్న ప్రార్థనలు దేవుడు వినుట లేదని అనేక సందర్భాల్లో వింటున్నాం. అందుకెన్నో కారణాలుం డొచ్చు. అందు ఓ కారణం ఎంతో ఆశ్చర్యం కలిగిస్తుంది. తెలుసుకున్న తర్వాత మనమెంతో మార్పు చెందుతాం. అందుక్కా రణం.. వాక్య మనల్ని గద్దిస్తుంది.. తద్వారా మారుస్తుంది. అనేకు లకు మేలుకరంగా మన ప్రార్థనలుంటాయి.

రక్తంతో తడిసిన చేతులతో మనం ప్రార్థన చేస్తున్నామా? చేస్తే సరి చేసుకోవాల్సిందే!

**మీ చేతులు రక్తముచేతను మీ వ్రేళ్లు దోషముచేతను అపవిత్ర పరచబడి యున్నవి (యెషయా 59:3).**

పై వాక్యంలో చెప్పబడినట్లు 'రక్తము చేత' అపవిత్రపరచబడిన చేతులు ఎవరికుంటాయి? నరహత్యలు చేసిన కయీను వంటివారికే కదా అనుకొంటుంటాం. అది నిజమే. కాని, మనం కూడా తెలియకుండానే బైబిలు ప్రకారం నరహత్యలు చేస్తుంటాం. అంటే నిజంగా నరుల్ని చంపుతున్నామని కాదు. మరెలా మనం హత్యలు చేస్తామన్నది ఈ క్రింది వచనం చదివితే మీకే తెలుస్తుంది.

**తన సహోదరుని ద్వేషించు వాడు నరహంతకుడు; ఏ నరహంతకునియందును నిత్య జీవముండదని మీరెరుగుదురు (1యోహాను 3:15).**

చదివారుగా! ఇప్పుడు ఆలోచించండి. మన జీవితంలో ఎన్నిసార్లు మన సహోదరుల్ని ద్వేషించి ఉంటామో. అన్నిసార్లు మన నరహంతకుల మయ్యామనే వాక్యం ఖండితంగా చెబుతుంది. కాబట్టి మనలో ఎవరూ తన సహోదరుని ద్వేషింపరాదు. వారు చెడ్డక్రియల్ని చేస్తుంటే ఆ క్రియల్ని ద్వేషించాలి. వారిని ద్వేషింపక, వాక్యమనే బలమైన ఆయుధంతో వారి మార్పుకు దోహదపడాలి. తద్వారా వారితోబాటు మనందరి ప్రార్థనలూ దేవుడు వినేట్లు చేసుకోగలం. మనం ప్రార్థిస్తే చాలు.. దేవుని జవాబు వెంటనే వస్తుంది. ఇది యేసుక్రీస్తు మనకు చూపిన, నేర్పిన మాదిరి. మనందరి జీవితాలు అట్టి విధంగానే ఉండాలని దేవుని వేడుకొంటూ ప్రార్థిస్తున్నాం.

## పాఠకులకో సదవకాశం.. మీరే రచయితలు!

**దేవుని గురించి వ్రాయాలనుందా? అయితే బైబిలుపై మీకొచ్చే తలంపులేవైనా మాకు తెలపండి. వాటిని లేఖనానుకూల శీర్షికగా మలచి 'క్రైస్తవనాడు' ప్రచురిస్తుంది. తద్వారా మీకొచ్చే దైవికతలంపులు అనేకులకు ఆదరణకర రచనలుగా మార్పుచెందుతాయి. అనేకులను ఆశీర్వాద పాత్రులనుగా మారుస్తాయి. తద్వారా మనకు ఆశీర్వాదాలు వస్తాయి. ఆ రచన మీ రచనగా మీ ఫోటోతోనే ప్రచురిస్తాం. పాఠకుల్లో రచనాశక్తి పెంపొందింపజేయాలన్నదే 'క్రైస్తవనాడు' కోరిక. తలంపు మీరు వ్రాసి పంపండి.. దాన్ని విస్తరించి ఉచితంగా ప్రచురిస్తాం. ప్రోత్సాహకానుక పంపుతాం.**

- **బైబిలు కాలేజీల్లో ఇస్తున్న డిగ్రీలు, డాక్టరేట్లు ఎంతవరకు ఉపయోగం?!**
- **తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖులుగా గుర్తింపబడుతున్న ఎందరికో ఓ కాలేజీవారు డాక్టరేట్లు ఇచ్చారా?**
- **అసలు బైబిల్ కాలేజీలు ఇస్తున్న డిగ్రీలకు విలువుంటుందా? ఉంటే అవి ఎలాంటి కాలేజీలై ఉండాలి?**

## బౌన్సర్ల (బాడీగార్డుల) మధ్య బోధకులు!

**తదితర విషయాలపై సంచలనాత్మక వివరణలు తదుపరి 'క్రైస్తవనాడు'ల్లో.**

విజయనగరం | పాస్టర్ రవికుమార్ అలజంగి ఆధ్వర్యంలో...



మేము పునరుత్థానుడైన క్రీస్తును ప్రకటించుచున్నాము
ప్రార్థిద్దాం! పాల్గొందాం!! పరుగెడుదాం!!! ప్రకటిద్దాం!!!!

## పునరుత్థానము చాటెదం

(యేసు క్రీస్తు సిలువ మరణం - తిరిగిలేచుట)

**16-04-2017** (ఈస్టర్ ఆదివారం)
మధ్యాహ్నం 3.00 గంటల నుండి

వెహికల్ ర్యాలీ:
**కోట నుండి కోట వరకు**
(మూడు లాంతర్లు, గూడ్స్ షెడ్, కలెక్టర్ ఆఫీసు, R&B, RTC కాంప్లెక్స్ మీదుగా)

గత సంవత్సరం వలె సంఘకాపరులు, సంస్థ, సహవాస నాయకులు, విశ్వాసులు సహకరించి పాల్గొని జరిగించుచున్న ఈ ర్యాలీలో మీరునూ పాల్గొనగలరని ప్రేమతో ఆహ్వానించుచున్నాము

Living Word
Theological College

"Living Word Theological College seeks to train and develop passionate servants of Jesus Christ to accomplish the Great Commission"

- Bishop Dhanraj Kota,
Chairman, LWT College.



# LIVING WORD
## Theological College

Netajinagar, Sainikpuri, Kapra, Hyderabad

**Offers**
**Bachelor of Theology**
**2 Years Residential Course**

**Qualifications**
**Born Again & Inter Pass**

**Contact for**
**Application & Prospectus**

**# 101, YMCA Complex,**
**Sarojini Devi Road,**
**Secunderabad - 500 003**
**Ph : 040 27804433**
**njmoffice@gmail.com**

**Director : Rev.Dr.Dhanraj Kota**
**9849272313**

PARTNERING WITH YOU
IN PURSUING YOUR CALL



Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 13 - 237, Ambedkar Nagar, Old Police Station Center, Nr.TIC Point, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh State, INDIA. Ph : 9346960601,9866113513. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at JC Printers, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 40.